



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

శుక్రవారం | 27 ఫిబ్రవరి 2026

పేజీలు 8

## కను రమణీయంగా శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రిస్వామి పట్టాభిషేక మహోత్సవం

- జయ వీర బ్రహ్మ జై గోవింద నామ జై నామస్మరణతో మారు మోగిన ఆలయం

-అశేషంగా తరలి వచ్చిన భక్తులు

-వేడుకకు వచ్చిన అతిరథ మహారథులు





బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్: నాలుగేళ్లుగా వేచి చూస్తున్నా సమయం వచ్చింది సరిగ్గా మధ్యాహ్నం 12.10 గంటలకు శ్రీ వీరధర్మయ వెంకటాద్రి స్వామి మఠాధిపతి మిగతా 2లో

## అసెంబ్లీతో ఆటా?




- చట్టసభలో చెరువు మాయం

- చెరువును ప్రభుత్వ భూమిగా చూపిన 'మహాశయులు' ఎవరు?

- 5.60 ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్టు మంత్రివర్యుల ధృవీకరణ

- రికార్డుల్లో చెరువుతొట్టి... సభలో సాధారణ భూమి?

- భూమి స్వరూపం మార్పుపై అనుమానాలు

కడప జిల్లా రాజంపేట మండలం తాళ్లపాక గ్రామ చెరువు వ్యవహారం ఇప్పుడు కేవలం భూమి వివాదం కాదు. అది చట్టసభ గౌరవం, పరిపాలనా పారదర్శకత, ప్రజా నమ్మకానికి సంబంధించిన కీలక ప్రశ్నగా మారింది. చెరువు నిజ స్వరూపం పూర్తిగా వెలుగులోకి వచ్చినప్పుడే అనుమానాల మబ్బు వీడనుంది.



కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: తాళ్లపాక చెరువును అన్నమాచార్య ప్రైవేటు యూనివర్సిటీ ఆక్రమించిందనే ఆరోపణలు ఇప్పటికే చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి శాసన మిగతా 2లో

## క్షణాల్లో ఆస్తి పన్ను చెల్లింపు

-ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్ స్కానర్లు

-సమస్యలపై కూడా ఫిర్యాదులకు అవకాశం

-త్వరలో అమలు

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ప్రజలు తమ ఆస్తి పన్ను చెల్లించేందుకు పురపాలిక కార్యాలయానికి వెళ్లక తప్పడం లేదు. అలాగే తమ నివాస ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని సంబంధిత అధికారులను కార్యాలయం వద్దకు వెళ్లి అడగాల్సి వస్తోంది. ఇలాంటి నేపథ్యంలో అధికారులను కలిసేందుకు ప్రజలు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేని పరిస్థితులు రానున్నాయి. పురపాలికల్లో ప్రతి ఇంటి గోడకు, డోర్ కు అతికించే క్యూఆర్ కోడ్ ని స్మార్ట్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి ఆస్తి పన్ను చెల్లించోచ్చు. సమస్యల పైన ఫిర్యాదులు చేయవచ్చు. ఈ వినూత్న ప్రాజెక్టును రాష్ట్రంలో అన్ని నగరాలు, పట్టణాల్లో అమలులోకి తేవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఇప్పటికే వివిధ పనుల కోసం పుర, నగరపాలక సంస్థల కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏడాది క్రితం పురపాలిక మిత్ర యాప్ ను అమలులోకి తెచ్చింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు యాప్ లో ఫోటోలతో సహా అప్లోడ్ చేసిన వెంటనే వాటిని పరిష్కరించేలా యాప్ ను డిజైన్ చేశామని పాలకులు మిగతా 2లో






## అహోబిలానికి భక్తుల పాదయాత్ర

లింగాల మేజర్ న్యూస్ :లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన శ్రీలక్ష్మి నరసింహ స్వామి దర్శనార్థం అహోబిలంకు పాదయాత్రగా బయలుదేరారు. మిగతా 2లో

## మాచిరెడ్డిపల్లిలో వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 30వ వార్షిక బ్రహ్మోత్సవాలు



8లో

## సొమ్ము ఒకరిది సోకు మరొకరిది

-డిసిసి బ్యాంకుల్లో వైసిపి ఘరానా మోసాలు

-టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

సిద్ధవటం మేజర్ న్యూస్:వైసిపి నేతల అక్రమాలు ఒక్కొక్కటి క్రమంగా వెలుగులోకి వస్తున్నాయని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని డిసిసి బ్యాంకులో మా టిడిపి నేతలు సొసైటీ చైర్మన్గా ఎన్నికైన తర్వాత చూస్తే భూమి ఒకరి పేరుతో రుణాలు ఒకరి పేరుతో తీసుకున్నారని వైసిపి బ్యాంకులను కూడా మోసాలు చేసిందని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు మండలం లోని మూలపల్లె గ్రామం లో గురువారం ఆయన గ్రామ సభలో మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తులతో కలిసి ప్రతి వారం గ్రామసభ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు వైసిపి ప్రజా ప్రతినిధులు డిసిసి బ్యాంకుల్లో ఘరానా మోసాలు చేశారని వైసిపి నేతల అక్రమాలు ఒక్కొక్కటి వెలుగు లోకి వస్తున్నాయని భూమి ఒకరి పేరుతో ఉంటే రుణాలు మరొకరు పొందినారని ఎలాంటి ఆధారాలు లేకుండా బ్యాంకులను కూడా మోసాలు చేశారని టిడిపి నేతలు సింగిల్ విండో అధ్యక్షులుగా నియమితుల పైనాక వైసిపి నేతల మోసాలు మిగతా 2లో



## క్షణాల్లో ఆస్తి పన్ను చెల్లింపు

**(మొదటి పేజీ తరువాయి)**చెప్పుకున్నారు. కానీ నిజానికి క్షేత్రస్థాయిలో ఈ యాప్ ద్వారా ఒరిగిందేమీ లేదు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించడం జరిగింది. ప్రజలు తమ దగ్గరలోని సచివాలయాలకు వెళ్లి సేవలు పొందారు. ఎలాంటి సిఫార్సులు, అవినీతి లేకుండానే ప్రజలు సచివాలయాల ద్వారా సేవలు పొందారు. కూటమి ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థను చిన్న భిన్నం చేసిందన్న విమర్శలున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ఇప్పుడు ఆస్తి పన్ను, ఇతరత్రా ఫీజులు కూడా ఇల్ల నుంచే చెల్లించేలా క్యూఆర్ కోడ్ స్కానర్ల ను వినియోగించే ప్రాజెక్టు వైపు మొగ్గు చూపుతోంది. రాష్ట్రంలో నగరాలు పట్టణాల్లోనీ 45 లక్షల ఇల్లు, అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలకు క్యూఆర్ కోడ్ లు అతికించాలని భావిస్తున్నారు. ఇది ఇలా ఉండగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే ఇంటి సమగ్ర సమాచారాన్ని వాటి యజమానులు తెలుసుకోవచ్చు. ఇల్లు, దుకాణాల నిర్మాణ విస్తీర్ణం, ప్రతి ఏటా చెల్లిస్తున్న ఆస్తి పన్ను బకాయిలు ఉంటే ఆ వివరాలు కనిపిస్తాయి. వ్యాపార సంస్థ, దుకాణమైతే ట్రేడ్ లైసెన్స్ ఫీజుల బకాయిలు తెలుసుకోవచ్చు. కాగా రెండో దశలో వాణిజ్య సంస్థల వివరాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఇళ్లకు సమీపంలోనీ హోటల్లు, డిపార్ట్మెంటల్ స్టోర్ లు, సినిమా థియేటర్లు, జిమ్ లు, క్లబ్ లు, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్లు, విద్యాసంస్థల వివరాలు తెలుసుకునేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాటిని సంప్రదించేందుకు ఫోన్ నెంబర్లు పెడుతున్నారు. రెండో దశలో ఇవి అందుబాటులోకి వస్తాయి. పుర, నగరపాలక సంస్థల సేవల గురించి సులువుగా తెలుసుకునేలా కేంద్రం ప్రవేశపెట్టిన సిటీ సర్వీస్ సెంటర్ల కార్యక్రమంలో భాగంగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుంది. ఇందుకోసం కేంద్రం కేటాయించిన నిధుల్లోంచి కొంత ఖర్చు చేయనున్నారు.

## కను రమణీయంగా శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి పట్టా భిషేక మహోత్సవం



**(మొదటి పేజీ తరువాయి)**సింహాసశీనులై నవరత్నా స్వర్ణ కిరీటాన్ని తలపై ధరించి ఆసీనులై భక్తులకు మొదటిసారిగా దర్శనమిచ్చారు. ఆధ్యాత్మిక పండితులు వెంటరాగా పల్లకిలో అంతకుముందు మహా ద్వారం వద్దకు వచ్చి భక్తులకు శిష్యులకు దర్శనమిచ్చారు అనంతరం మహా నివేదన మందిరం నుంచి ప్రాంగణంలోని యాగశాల వద్ద సింహాసనం పై ఆసీనులయ్యారు. కందిమల్లాయపల్లె ప్రజలతోపాటు మండలం నుంచి వేలాదిగా భక్తులు శిష్యులు తరలివచ్చి ఆశీర్వాదం పొందారు అనంతరము మఠం సిబ్బంది మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామికి తులాభారం నిర్వహించారు సాయంత్రం ప్రముఖులకు బ్రహ్మంగారి మెమెంటోలను అందించి సన్మానించారు వచ్చిన భక్తులకు శిష్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి అవసరం లేకుండా మఠం మేనేజర్ ఈశ్వర చారి పి పి ఎన్ ప్రసాద్ ఉపాధిపతి సోదరులు వీరంభట్లయ్య దత్తాత్రేయ ఏర్పాట్లు పర్యవేక్షించారు ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఏడుగురు సబ్ ఇన్స్పెక్టర్లు 70 మంది సిబ్బంది విధుల్లో పాల్గొని బందోబస్తు నిర్వహించారు.

## ఉద్యమి సభ్యత్వ నమోదు మహా యజ్ఞం

**కడప టౌన్, మేజర్ న్యూస్:**జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ఆ పార్టీ నాయకులు తుంగా రమణయ్య,జి వి రమణ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ నామధేయంతో అర్చన చేసి జనసేన ప్రచారం ప్రారంభించారు. కడప నగర ప్రజలు,మహిళలు అందరూ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకొని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పాటుపడాలని వారు కోరారు.భారత దేశ సమగ్రత,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు సాయి స్వరూప్ గజ్జల సాయి రాజగోపాల్ నాగరాజు సిద్ధు తదితరులు పాల్గొన్నారు






## సొమ్ము ఒకరిది సోకు మరొకరిది

**(మొదటి పేజీ తరువాయి)**ఒక్క కోటి బయటకు వస్తున్నాయని రాజంపేటలో 4, కోట్ల, రూ, వైసీపీ నేతలు చేసిన ఘరానా మోసం త్వరలో బట్టబయలు అవుతుందని నిరుపేద రైతులను మోసం చేసి బ్యాంకు రుణాలు నొక్కేశారని తెలిపారు సాక్షాత్తు తిరుమల తిరుపతిలో లడ్డులోనే కల్తీ చేసిన వైసీపీ నేతలు బ్యాంకులను కూడా మోసాలు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర దూదేకుల సంక్షేమ, ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, క్లస్టర్ ఇంచార్జ్, రాజా నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, నిత్య పూజేశ్వర కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జవహర్ భాష, సంజీవరెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ మునిరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యుడు చలమయ్య, రైతు విభాగపు కన్వీనర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చెంచయ్య నాయుడు సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, మహిళా అధ్యక్షురాలు సుబ్బమ్మ, సర్పంచ్ ప్రతినిధి లు, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పార్ల శ్రీనివాసులు, వెంకట సుబ్బారెడ్డి, నాగభూషణం నాయుడు, బాలినేని సుబ్బరాయుడు, ఓబులేష్ నాయుడు, శ్రీనివాస నాయుడు, హరి, తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.

## అసెంబ్లీతో ఆటా?

**(మొదటి పేజీ తరువాయి)**మండలిలో ప్రశ్న లేవనెత్తగా, 18.02.2026న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానం ఇచ్చారు. "తాళ్లపాక రెవెన్యూ గ్రామంలోని 1076, 1080, 1082 సర్వే నెంబర్లలో 5.60 ఎకరాలు ఆక్రమణలో ఉన్నాయి" అని వెల్లడించారు. అయితే ఆ భూమిని చెరువుతొట్టి అని కాకుండా సాధారణ ప్రభుత్వ భూమిగా పేర్కొనడం ఇప్పుడు వివాదానికి కేంద్రబిందువైంది.

**రికార్డుల్లో చెరువుతొట్టి... సభలో ప్రభుత్వ భూమి?**

ఈ సర్వే నెంబర్లకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు చెరువుతొట్టి స్వరూపాన్ని సూచిస్తున్నాయి. చెరువుతొట్టి అంటే చెరువు విస్తరణ ప్రాంతం, వర్షపు నీరు నిల్వ ఉండే సహజ పరిధి, భూగర్భ జలాలకు మూలాధారం. అయితే శాసనమండలిలో ఇచ్చిన సమాధానంలో అదే భూమిని సాధారణ ప్రభుత్వ భూమిగా చూపించడం అనుమానాలకు తావిస్తోంది. ప్రాథమిక నివేదికల్లో మార్పు జరిగిందా? పైస్థాయిలో సవరణ చేశారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**తక్షణ చర్యలు తప్పించుకునేందుకేనా?**

ఒకసారి భూమి చెరువు భాగమని అధికారికంగా నిర్ధారణ అయితే పర్యావరణ పరిరక్షణ చట్టాలు నేరుగా వర్తిస్తాయి. కూల్చివేత చర్యలు తప్పవు. జాప్యానికి అవకాశం ఉండదు. అదే భూమిని సాధారణ ప్రభుత్వ భూమిగా చూపితే ప్రక్రియ సుదీర్ఘమవుతుంది. నోటీసులు, అప్పీలు, పరిపాలనా పరిశీలనలు అంటూ వ్యవహారం లంబించవచ్చు. ఈ వ్యత్యాసమే ఇప్పుడు ప్రధాన అనుమానంగా మారింది.

**న్యాయపరంగా విచారణలోనే!**

తాళ్లపాక చెరువు ఆక్రమణలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో 123/2025 నెంబరు కేసు కొనసాగుతోంది. నోటీసులు అందుకున్న ప్రభుత్వం ఇంకా సమాధానం చెప్పలేదు. అన్నమాచార్య యూనివర్సిటీగానీ, వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా ఉన్న అప్పటి అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా, తహసీల్దార్ పీర్ మున్నీ న్యాయవాదులనే నియమించుకోలేదు. తదుపరి వాయిదా ఏప్రిల్ 2వ తేదీ ఉంది. అదేవిధంగా ఫిర్యాదులు కేంద్ర స్థాయికి చేరినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు వెళ్లినట్టు తెలిసింది. ఉన్నత విద్యామండలి కూడా ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నట్టు వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో శాసనమండలిలో వచ్చిన సమాధానం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**నిర్మాణాల చట్టబద్ధతపై ప్రశ్న**

ఒకవేళ ఈ భూమి చెరువుతొట్టి అని అధికారికంగా నిర్ధారణ అయితే అక్కడి నిర్మాణాల చట్టబద్ధతే ప్రశ్నార్థకమవుతుంది. భవిష్యత్తులో విద్యాసంస్థ హోదా, అనుమతులు, గుర్తింపులపైనా ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే భూమి స్వరూపాన్ని సాదాసీదాగా చూపించే ప్రయత్నం జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**స్పష్టత ఎప్పుడొస్తుంది?**

శాసనమండలికి సమాధానం ఇవ్వడానికి ముందు స్థానిక రెవెన్యూ అధికారులు నివేదిక ఇస్తారు. జిల్లా స్థాయి పరిశీలన అనంతరం శాఖాధిపతి ఆమోదంతోనే మంత్రి సభలో సమాధానం చెబుతారు. అయితే అసలు భూ రికార్డులు, సభలో ఇచ్చిన సమాధానం మధ్య వ్యత్యాసం ఉందా లేదా అన్నది అధికారికంగా వెల్లడించాల్సిన అవసరం ఉందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. చెరువులు గ్రామాల జీవనాధారం. అవి కాగితాలపైనా స్వరూపం కోల్పోతే భవిష్యత్తుకు ప్రమాద సంకేతమని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## అహోబిలానికి భక్తుల పాదయాత్ర

**(మొదటి పేజీ తరువాయి)**మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది సంప్రదాయంగా అహోబిలానికి పాదయాత్ర నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వారు తెలిపారు. స్వామివారి కృపతో గ్రామానికి శాంతి, సౌభాగ్యం, మంచి వర్షాలు, పంటలు కలగాలని ప్రార్థిస్తూ ఈ యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. మార్గమధ్యంలో భక్తులకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పించేందుకు కేతిరెడ్డి సరస్వతి, రామచంద్రారెడ్డి అన్నదాన సౌకర్యం కల్పించినట్టు వారు తెలిపారు.ఈ పాదయాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహంతో, భక్తి భావంతో కొనసాగుతోంది.


ఆర్.ఓ.సి. నెం.1394/MGF/E1/2025 తేది: 26.02.2026

**మదనపల్లె పురపాలక సంఘము**

**ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు**

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | కాల్ | నిధులు | టెండర్ ఐ.డి.లు | Esst. మొత్తము |
|---|---|---|---|---|
| 1 | 5th call | SAC/సాధారణ నిధులు (పనులు) | 906426, 906402,906432,906414 | రూ. 54.48లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం.1

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 26.02.2026 : 11.45AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 02.03.2026: 11.45AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 02.03.2026: 11.50AM

షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

Sd/- K. Prameela
కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము

## శ్రీశివ లీల విలాస ప్రవచనం

**-భక్తులు, ప్రజలు పాల్గొనండి.. పొలతల ఈవో, చైర్మన్**



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పోలతలలో 27. 02. 2026 వ తేదీన ఉదయం 10 గంటలకు నైమిశారణ్య పీఠాధిపతులు హిందూ కార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ పూజ శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారి శ్రీ శివ లీలా విలాసం గూర్చి ప్రవచన కార్యక్రమం ఉంటుందని ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొలతల క్షేత్రం చైర్మన్ శిరిగి రెడ్డి రాజారెడ్డి,, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణా నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నక్కల దిన్నె శ్రీ శివాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రెడ్యం

**–ప్రత్యేక పూజలు నిర్వహించిన రెడ్యం**





**మైదుకూరు మేజర్ న్యూస్ :**చాపాడు మండలం నక్కలదిన్నె లో శ్రీ శివాలయంలో విగ్రహ ప్రతిష్ట గురువారం ఘనంగా జరిగింది. వైఎస్ఆర్సిపి నేత శెట్టిపల్లె సిద్ధార్థ రెడ్డి, పలువురి ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి కి తీర్ధ ప్రసాదాలు అందజేసి, పూలమాలవేసి ఆశీర్వదించారు. అనంతరం రెడ్యశీ బండలాగుడు పోటీలను ప్రారంభించారు.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తప్పనిసరి

**- పథకాల లబ్ధికి నమోదు చేయించుకోవాలి**



**పుల్లంపేట, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని ఉడుమువారిపల్లి గ్రామంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వివరాలను నమోదు చేసి ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ చేపట్టారు.మండల వ్యవసాయ అధికారి యస్. ప్రవీణ్ మాట్లాడుతూ, కేంద్ర––రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల లబ్ధి పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ౣవీ ఖఱఝఖఅ, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, పంట బీమా, పంటల విక్రయాలు వంటి ప్రయోజనాలు పొందాలంటే ఈ నమోదు అవసరమని స్పష్టం చేశారు.భవిష్యత్తులో రైతుల భూమి వివరాలు, పంటల సాగు సమాచారం, సబ్సిడీలు, బీమా క్లెయిమ్‌లు వంటి అంశాలు డిజిటల్ విధానంలో నిర్వహించబడనున్నందున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఒకే ఐడి ద్వారా రైతుల డేటా సమగ్రంగా అందుబాటులో ఉండటం వల్ల పథకాల అమలు పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతుందని వివరించారు.మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ సహాయకులు నమోదు ప్రక్రియ చేపడుతున్నారని, రైతులు ఆధార్, పట్టాదారు పాసుబుక్, బ్యాంక్ ఖాతా. ఆధార్ లింక్ ఫోన్ నెంబర్ వివరాలు వంటి అవసరమైన పత్రాలతో సంప్రదించాలని సూచించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాల పూర్తి లబ్ధి పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## ఒకటిన విద్యార్థులకు పరీక్షలు

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని బెస్తవారిపల్లె గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు 2026 27 సంవత్సరాల సంబంధించి 5వ తరగతి నుండి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్నటువంటి విద్యార్థులకు మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పరీక్ష ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 12 గంటల నుండి ఒంటిగంట 30 నిమిషాలు వరకు. ఐఐటి నీట్ విద్యార్థులకు మూడు గంటల నుండి 4:00 వరకు పరీక్ష ఉంటుందన్నారు. అలాగే ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులకు మార్చి 8వ తేదీ ఆదివారం 10 గంటల నుండి 11:30 నిమిషాల వరకు 8 9 10 తరగతి విద్యార్థులకు అదేరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల 30 నిమిషాల వరకు పరీక్ష ఉంటుందన్నారు అప్లై చేసుకునేటువంటి విద్యార్థులు వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు. ఇతర వివరాలకు 9704550134 నెంబర్ను సంప్రదించాలన్నారు.

## మఠాధిపతి పట్టాభిషేకం మహోత్సవంలో సందడి చేసిన ప్రముఖులు







బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. వీరధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం మహోత్సవంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. మైదుకూరు మాజీ శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి తెలంగాణ అసెంబ్లీ మొదటి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి హైదరాబాద్ నేర విభాగం అసిస్టెంట్ కమిషనర్ కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతిదీ తులసి రెడ్డి బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు యువ నాయకుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి విజయవాడ శ్రీవక్షేత్రం పీఠాధిపతి శివ స్వామి భక్త బృందం బ్రహ్మ పదం పీఠాధిపతి కృష్ణమాచారి మఠాధిపతి బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదం పొందారు అంతకుముందు మఠాధిపతిని శాలువాలతో వారు సత్కరించారు.

## దిన్నెల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** రాయవరం పి హెచ్ సి పరిధిలోని లోని దిన్నెల గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు డాక్టర్ శేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది 25 మందికి చికిత్స అందించారు. డాక్టర్ ప్రజలకు అవగాహనా కల్పిస్తూ పొగాకు, పాన్ మసాలా వాడారదని. తద్వారా నోటి కాన్సర్ మరియు గర్భశాయ కాన్సర్ మరియు రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకొని చికిత్స తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల లు శుభ్రం గా ఉంచుకోవాలని. ప్రతి శుక్రవారం నీటి పాత్రలు శుభ్ర పరచుకోలని. ఆలా చేయడం వలన దోమలు పెరగవని చెప్పారు. జ్వరాలు రావని చెప్పారు. రెండు వారల దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు దగ్గడం లక్షణాలు ఉంటే గళ్ళ పరీక్షలు చేసుకొంటే ఉచితంగా మందులు .ఇవ్వబడును.స్పర్శ జ్ఞానం లేని పొడలు ఉంటే లేప్రోజీ కావచ్చు కావున శరీరం పై పొడలు ఉంటే ఉచితంగా 6నెలలు నుండి 12 నెలలు ఉచితంగా మందులు ఇవ్వబడును. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ ఈ ఓ వీర నారాయణ హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ సి హెచ్ ఓ ప్రేమలత, సల్మోహన్ ఏ ఎన్ మ్ సౌజన్య మరియు ఆశాలు శ్యామల,జమున రాణి పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగానిర్వహించారు. శివాలయంలో గురువారం భక్తుల సమక్షంలో ఆరుద్ర నక్షత్రం పునస్కరించుకొని వేద పండితుల చేత వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా విధులు నిర్వహించాలి

**-బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..**






**బద్వేల్ మేజర్ న్యూస్:** 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా విధులు నిర్వహించేల శ్రమిద్దామనిబద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం లో భాగంగా గురువారము మునిసిపల్ కార్యాలయం నందు అక్షరాంధ్ర వాలంటీర్ల తో సమావేశం నిర్వహించారు. వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి అక్షరాస్యత అందించడంతో పాటు 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. అనంతరం కమీషనర్ ఉల్లాస్ – అక్షరాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ద్వారా చదవడం, వ్రాయడం తెలియని పెద్దలను గుర్తించి వారికి ప్రాథమిక విద్య అందించడం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.అక్షరాస్యతపై అవగాహన పెంపొందించే క్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్‌లు పంపిణీ చేయడం జరిగిందిఅన్నారు. పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించి బద్వేల్ ను పూర్తి అక్షరాస్య పట్టణంగా తీర్చిదిద్ద డంలో భాగస్వాములు కావాలని కమీషనర్ గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ హరినాథ్ ,సీఎంఎం కళ్యాణ్ బాబు, సీవోలు, ఆర్పీలు మరియు అక్షరాంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠానికి మహర్దశ

■ 119 కోట్లతో ప్రసాదం స్కీమ్ మంజూరు ■ యునెస్కో గుర్తింపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం ■ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** బ్రహ్మంగారి మఠానికి మహర్దశ రానుంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రసాదం స్కీం లో భాగంగా 109 కోట్లను మంజూరు చేసినట్లు మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం బ్రహ్మంగారిమఠంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. 140 కోట్లతో ప్రతిపాదనలు పంపగా19కోట్లుప్రభుత్వంఒప్పుకుందని పేర్కొన్నారు. బ్రహ్మంగారిమటానికి యునెస్కో గుర్తింపు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నామని గుర్తింపు వస్తే నిధులకు కొదవ లేకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుందని అన్నారు తమ కుమారుడు ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు బ్రహ్మంగారిమఠంలో భూ సమస్యలపై సీఎంను కలిశానని ఇప్పటికే ఎనిమిది వేల ఎకరాలు గుర్తించామని మొత్తం పదివేల ఎకరాలు పేదలకు పంచేలాగా ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం చేతుల మీదుగా పట్టాలను పేదలకు అందిస్తామని అందుకు సీఎంను ఒప్పించామన్నారు. ముదిరెడ్డిపల్లి చెరువుకు రేకలకుంటలకు ఎత్తిపోతల ద్వారా నీరు ఇచ్చేందుకు 16 కోట్లతో ప్రతిపాదనలు పంపామని అవి త్వరలో మంజూరు అవుతాయని అలాగే రేఖలకుంటకు బ్రహ్మం సాగర్ మీదుగా రహదారి నిర్మిస్తామని అన్నారు కేసీ కెనాల్ రెండు పంటలు రావాలని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మత్తుల కోసం 32 కోట్లు సీఎం మంజూరు చేశారని త్వరలో పనులు పూర్తి చేస్తామన్నారు మఠం మండలంలో ఇద్దరు దళిత యువకుల మృతి పై స్పందిస్తూ చట్టం తన పని తాను చేసుకుపోతుందని పోలీసులకుపూర్తి స్వేచ్ఛ ఇచ్చామని మందకృష్ణ మాదిగ బ్రహ్మంగారిమఠం వచ్చినప్పుడు అసెంబ్లీ సమావేశాల వల్ల కలవలేకపోయారని అందుకు చింతిస్తున్నానన్నారు. కులాలకు అతీతంగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు స్పష్టంగా చెప్పానన్నారు. పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నట్లు జిల్లా తెదేపా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు భవిష్యత్ తరాలకు అనుగుణంగా కాలజ్ఞానం ఎప్పుడో రచించారని గుర్తు చేశారు బ్రహ్మంగారి పేరుతో మండలం ఏర్పాటు చేయడం సంతోష్ దాయకం అన్నారు బాధ్యతలు తీసుకున్నాక మొదటి పర్యటన ఇదేనని ఉపాధి హామీ ద్వారా పనులు మార్చి 10లోగా పూర్తి చేసుకోవాలని లేకుంటే బిల్లులు రావని ఎవరిని నిందించి లాభం లేదని ఈ విషయం పనులు చేసే ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## అంగన్వాడీల డిమాండ్లు సహేతుకం

- వీరి పరిష్కారం ప్రభుత్వ బాధ్యత



**వేంపల్లె మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల డిమాండ్ లు సహేతుకం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థను 1975 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారన్నారు. వివిధ బహుముఖ సేవలనుఅంగన్వాడీలు అందిస్తున్నారని, వీరి డిమాండ్లను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతని తులసిరెడ్డి వెలిబుచ్చారు. అంగన్వాడీల కనీస వేతనం కింద రూ.26వేలు, గ్రాచుటీ నిభందనలు రూపొందించి మినీ అంగన్వాడీ కేంద్రాలను, అంగన్వాడీ సెంట్రల్ గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఖాళీ ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. వీరి రిలేదీక్షలు, ధర్మాకు కాంగ్రెస్ పూర్తి మద్దతిస్తుందని తులసిరెడ్డి వెల్లడించారు. ఈనెల 23 నుంచి రిలేదీక్షలు కొన సాగు తున్నాయని, మార్చి 2న మహాధర్నా ను అంగన్వాడీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్,విజయ్భాస్కర్,ఉత్తన్న,అమర్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మైదుకూరు రోడ్డు రిలయన్స్ పెట్రోల్‌బంక్ వద్ద జరిగే రోడ్డు పనులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నాణ్యతా లోపంలేకుండాపనులు నిర్వహించాలని సూచించారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు తోటమహేశ్వర రెడ్డి, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

## పట్రా కులస్థుల కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి కులస్తులు తరలిరావాలి





**వేముల మేజర్‌న్యూస్:** పట్రా కులస్థుల సహాయ సహకారంతో వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టి మార్చి 8 వ తేదీన ప్రారంభిస్తున్న పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం కి రాష్ట్రములోనేకాకుండా పక్క రాష్ట్రాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్క పట్రా కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలి అని ఆంధ్రా ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పెద్ద పోతుల చిన్న ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దపోతుల హనుమంత రాయుడు,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సత్య సాయి జిల్లా అధ్యక్షులు గుజ్జు రామాంజనేయులు,మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ రాష్ట్ర నాయకు వెంకట కృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,తలుపుల లోకేశ్వర్,నందీశ్వర, వేణు గోపాల్,చిన్న వెంగముని,గుండాలు కరపత్రాలు పంపిణీ చేసి పిలుపునిచ్చారు.గురువారం ఉదయం పులివెందులలోని స్థానిక రంగనాయకులు స్వామి దేవస్థానం నందు వివిధ ప్రాంతాల పట్రా కులస్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు.అలాగే వేంపల్లిమండలం వెలమవారిపల్లి,అశోక్ నగర్,బుగ్గ కొట్టాల,వేముల మండలం వేల్పుల,వేముల లో కరపత్రాలను పంపిణీ చేసి కులస్తులను కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి ఆహ్వానించి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి అని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సుబ్బు, రాజశేఖర్ పట్రా కులస్తులు ఉన్నారు.

## మఠాధిపతిని సన్మానించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ ,ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** పట్టాభిషేకం మహోత్సవంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్‌సుబ్బరామిరెడ్డి మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామిని సాలువ పూలమాలతో సన్మానించారు ఆయనతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# శాస్త్రోక్తంగా నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట

- అత్యంత వైభవోపేతంగా కుంభాభిషేక మహోత్సవాలు





**వేంపల్లె మేజర్‌న్యూస్:** నూతనంగా నిర్మించిన శ్రీనందీశ్వర ఆలయ విగ్రహా ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం కుంభాభిషేక మహోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ప్రతిష్టాచార్యులైన కనుమళ్ల సత్యనారాయణ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, యగశాల ప్రవేశం తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిష్టాచార్యులు మాట్లాడుతూ నాల్గో రోజైన గురువారం కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారిచే స్వహస్తములతో శ్రీవిజయ గణపతి, సుబ్రమణ్య స్వామి, కాలభైరవ, నవగ్రహా, శ్రీనందీశ్వర, ధ్వజ సాహితి శ్రీపార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి వారి నూతన విగ్రహా ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవ పూజ కార్యక్రమాలు వేద మంత్రోచ్చరణతో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఎస్వీ సతీష్ రెడ్డి పరామర్శ

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాట మురళీధర్ రెడ్డి(నందిమండలం)ని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి పరామర్శించారు. గురువారం కాట మురళి స్వగృహానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎస్వీ సతీష్ రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకుడు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బి.కొత్తకోట పట్టణ హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,వైసీపీ నాయకులు రఫీ,సాయిలు గురువారం ఉదయం పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నియో జవర్గం మరియు పట్టణంలో పలు విషయాలపై వారు చర్చించారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,అక్రమ కేసులకి అదేరపడకండి అని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి 2029లో హ్యాట్రిక్ విజయాన్ని అందజేసే విధంగా కృషి చేయాలని, అలాగే నా తమ్ముడు సమానుడైన ఎంపీ మిథున్ రెడ్డిని 2029లో అత్యంత భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని,వారి దౌర్జన్యాలు, అరా చకాలపై పోరాడి ప్రజల పక్షాన నిలవాలని సూచించా రన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సానుకూలంగా మలుచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పెద్దిరెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని,కావున వైసిపి శ్రేణులంతా పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదిక శ్రీ నారాయణ స్కూల్

▪ ప్రథమ వార్షికోత్సవంలో – సాంస్కృతిక క్రీడ ప్రదర్శనలతో విద్యార్థుల సందడి ▪ విద్యతో భవిష్యత్తుకు బలమైన పునాది ▪ శ్రీ నారాయణ – వేడుకలలో కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి




**కమలాపురం మేజర్‌న్యూస్** : కమలాపురం పరిధిలోని కొండాయిపల్లి సమీపంలో ఉన్న శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి, ప్రత్యేక అలంకరణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, విద్యార్థుల ప్రతిభాపాటవాలతో వేడుకలు సందడి చేశాయి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు ఆహ్వానితులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ముఖ్య అతిథులుగా స్కూల్ కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి, ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ నాగ ప్రశాంత్, నేవీ ఆఫీసర్ పి రాజారెడ్డి, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ వై భాస్కర్ వర్మ, స్కూల్ లైఫ్ మూవీ డైరెక్టర్ పులివెందుల మహేష్, సొసైటీ చైర్మన్ వాసుదేవరెడ్డి హాజరయ్యారు, స్కూల్ కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణ స్థాయి విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు, విద్యార్థులు సంతోషంగా నేర్చుకునే వాతావరణాన్ని కల్పించడం తమ ప్రధాన ధ్యేయమని అన్నారు, కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని అంశాల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు, నర్సరీ నుంచి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు, స్కూల్లో సొంత భవనం, ఏసీ కాంపస్, విశాలమైన తరగతి గదులు, మొత్తం ప్రాంగణం సీసీ కెమెరా పర్యవేక్షణ, డిజిటల్ ఎల్ఇడి ప్రాజెక్టర్ క్లాసులు, శుద్ధి చేసిన మినరల్ వాటర్ సదుపాయం, అన్ని ప్రాంతాలకు వ్యాన్ సౌకర్యం కల్పించామని వివరించారు, విద్యార్థుల కోసం హాస్టల్ వసతి, ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్, పోషకాహారంతో కూడిన భోజనం మరియు స్నాక్స్ సదుపాయం అందిస్తున్నామని తెలిపారు, ప్రత్యేకంగా కేరళకు చెందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియ





మించి మెరుగైన బోధన అందిస్తున్నామని పేర్కొన్నారు, అలాగే వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కర్రసాము, టైక్వాండో, కరాటే ప్రదర్శనలు, యోగా విన్యాసాలు, సాంప్రదాయ మరియు ఆధునిక నృత్యాలు, కలర్ పెయింటింగ్ ప్రదర్శనలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు, కాలిగ్రఫీ, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రదర్శనలు చేసి తల్లిదండ్రులను ప్రేక్షకులను అలరించారు, చిన్నారుల నుంచి ఉన్నత తరగతి విద్యార్థుల వరకు అందరూ ప్రతిభ చాటుతూ సభికుల ప్రశంసలు అందుకున్నారు, ముఖ్య అతిథులు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతంలో ఇంతటి సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమని అన్నారు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సంస్కారం స్పష్టంగా కనిపిస్తున్నాయని కొనియాడారు, చక్కటి భోజనం, శుభ్రమైన వాతావరణం, ఆధునిక బోధన పద్ధతులతో స్కూల్ ముందుకు సాగాలని ఆశీర్వదించారు, భవిష్యత్తులో ఈ విద్యాసంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్తు కోసం సరైన విద్యాసంస్థను ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పిల్లలను ప్రేమతో మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంతటి సదుపాయాలు కల్పించడం గొప్ప విషయమని అభినందించారు, శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు విద్యా ప్రతిభకు ప్రతీకగా నిలిచాయి, గ్రామీణ ప్రాంతంలోనూపట్టణవాతావరణంతో,ఆధునిక సదుపాయాలతో,నాణ్యమైనబోధనతోవిద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ విద్యాసంస్థ ముందుకు సాగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు, వచ్చిన విద్యార్థులతల్లిదండ్రులనుముఖ్యఅతిథులనుగౌరవ మర్యాదలతోప్రత్యేకంగాఆహ్వానించి గౌరవపూర్వకంగ ఆకట్టుకున్న స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు..

# వడ్డెర్ల అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ రావు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వడ్డెర్ల సంక్షేమం, అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఏపీ వడ్డెర సంక్షేమ అభివృద్ధికార్పొరేషన్‌చైర్మన్ ఈశ్వరరావు తెలిపారు. గురువారం కడప నగరంలోని బీసీ భవన్‌లో ఆదరణ పథకం3, కడపజిల్లా వడ్డెర్ల సమస్యల గురించి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వడ్డెర్ల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ ఆయా అంశాలపై వడ్డెర సంఘ నేతలతో సమీక్షిస్తున్నామన్నారు.సమావేశందృష్టికి తీసుకొచ్చిన అన్ని అంశాలను ముఖ్యమంత్రితో పాటు మంత్రులు లోకేష్, సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతోపాటు స్థానిక సమస్యలను ఆయా శాసనసభ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెర్ల ముద్దుబిడ్డ వడ్డె ఓబన్న జయంతి వేడుకలు అదికారిక కార్యక్రమంగా నిర్వహించి వడ్డెర్లకు తగిన గౌరవాన్ని కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాబోయే కాలంలో వడ్డెర్లకు సంబంధించి అన్ని అంశాల్లో తగిన న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ దేరంగుల రమణయ్య, ఏపీ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తమ్మిశెట్టి రమాదేవి, ఇతర డైరెక్టర్లు గండికోట వెంకట సుబ్బయ్య, దుర్గా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ సాదించాలి



**తొండూరు మేజర్‌న్యూస్** : పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ సాధించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తొండూరు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడుకెవి సుబ్బారెడ్డి విద్యార్థులకు దిశ నిర్దేశం చేసారు. పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తొండూరు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు.ఉపాధ్యాయులు తమప్రసంగంలోవిద్యార్థుల పరీక్షల్లో పాటించ వలసిననియమాలు,విధానాలగురించితగినసూచనలుసలహాలు అందజేశారు. అనంతరంజరిగినసాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి .సినిమా పాటలకు, భక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు బాగా ఆకట్టుకున్నాయి.

## పిటీయం ఎంపీడీఓగా పి.చంద్రశేఖర్ రెడ్డి



**పెద్ద తిప్పసముద్రం, మేజర్‌న్యూస్** : పెద్ద తిప్ప సముద్రం మండలం నూతన ఎంపీడీవోగా పి చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఇంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో ఈఓ పీఆర్డిఓగా ప్రతాప్ రెడ్డిఇక్కడఇంచార్జ్ఎంపీడీవోగా పని చేశారు. తన స్థానంలో బైరెడ్డిపల్లి నుంచి చంద్రశేఖర్ రెడ్డిని పిటియం ఎంపీడీఓగా ఉన్నతఅధికారులునియమించారు.నూతన ఎంపీడీఓ పి.చంద్ర శేఖర్‌రెడ్డిను మండలపరిషత్ కార్యాల యం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# సైబర్ సెక్యూరిటీ రంగంలో పుష్కలమైన ఉద్యోగావకాశాలు

– మిట్స్ వర్శిటీలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఎపిక్స్



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు గురువారం జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఎపిక్స్ – 2026ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ యాశ్వాల్, సీనియర్ మేనేజర్,ఏ.టి అండ్ టి కంపెనీ, బెంగళూరు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ దాడుల పెరుగుదల,డేటా భద్రత,ఆన్‌లైన్ మోసాలు అంతకంతకూ పెరుగుతున్నాయన్నారు. నకిలీ ఈ – మెయిల్స్,బ్యాంక్ లేదా కంపెనీల పేరుతో వచ్చే లింకులు ద్వారా వినియోగదారుల పాస్‌వర్డ్‌లు,ఓటీపీలు,బ్యాంక్ వివరాలు దొంగిలించడం జరుగుతోంది.సైబర్ నేరగాళ్లు ఏమాత్రం అనుమానం రాకుండా ప్రజల ఖాతాల నుంచి డబ్బును ఊహించలేని విధంగా దోచేస్తున్నారని ఆయన అన్నారు.ఆధునిక సైబర్ మాయాజాలంతో సామాన్యులనే కాకుండా ప్రముఖుల్నీ సైతం మోసం చేస్తున్న అనేక ఘటనలు ఇటీవలి కాలంలో వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజల్లో సైబర్ భద్రతపై విస్తృత అవగాహన అవసరమనిఆయన స్పష్టం చేశారు.వ్యక్తిగత సమాచారం రక్షణ,పాస్‌వర్డ్ భద్రత,రెండు – దశల ధృవీకరణ, సురక్షిత బ్రౌజింగ్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.సైబర్ సెక్యూరిటీ రంగంలో ఉన్న ఉద్యోగావకాశాలు,ఎథికల్ హ్యాకింగ్,నెట్‌వర్క్ సెక్యూరిటీ,క్లౌడ్ సెక్యూరిటీ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ భద్రతకు ఉన్న అవసరం మరింత పెరుగుతోందని,పరిశ్రమ అవసరాలకు తగినట్లు విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునన్నారు.ఈకార్యకమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్–స్కూల్ అఫ్ కంప్యూటింగ్‌డాక్టర్‌చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధి పతి డాక్టర్ బి.పెరిసిస్ అర్చన,ఫ్యాకల్టీ కో – ఆర్డినేటర్స్ డాక్టర్ సచికంత దాస్,అసిస్టెంట్ ప్రొఫెసర్ రోని దాస్,శ్రీలక్ష్మిప్రీతీమరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వైయస్ఆర్ కడప జిల్లా జేఏసీ చెర్మన్‌గా శ్రీ.బి.శ్రీనివాసులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఏపీ ఎన్జీ జివోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ.బి.శ్రీనివాసులు అధ్యక్షతనగురువారంసాయంత్రం కడప ఎన్జిజిఓ హోమ్ నందు జేఏసీ ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమమునకు అన్ని సంఘాల జిల్లానాయకులుజేఏసీగా ఏర్పాటు చేసుకోవడమైనది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్జీవోస్ కార్యవర్గసభ్యులుసిటీ ఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు ఆర్.టి.సీ ఉద్యోగులుఉపాధ్యాయులు, పెంక్షనర్స్ మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థి దశలోనే సేవాభావాన్ని కలిగి ఉండాలి

– హెచ్ఎం మస్తాన్ వలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థి దశలోనే సేవా భావాన్ని కలిగి ఉండాలని ఎంపిపి పాఠశాల హెచ్ఎం మస్తాన్ వలి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా చేపడుతున్న వివిధ సామాజిక సేవలు ఎంతో ప్రశంసనీయం అని, భవిష్యత్ లో మరిన్ని సేవలు చేయాలని కోరారు. సమాజం పట్లఅవగాహన కలిగి సేవా తత్పరతతో దేశాభివృద్ధిలో భాగస్వామ్యమై ఉత్తమ సమాజ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సేవల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే సర్టిఫికేట్‌లు ప్రధానచేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్‌ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు పిహెచ్డి ప్రధానం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులపట్టణంలోనిజేఎన్టీయూ కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్గా పని చేస్తున్న పల్లేటి వెంకట సుమకి అనంతపురంలోని జెఎన్టియు యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ విశ్వవర్ధన్ తెలిపారు పులివెందుల జేఎన్టీయూలో యూనివర్సిటీ ఆచార్యులుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ ఎస్ చంద్రబాబు రెడ్డి పర్యవేక్షణలో డిజైన్ ఆఫ్ ఇంప్రూవ్ నెట్ అండ్ హైబ్రిడ్ క్లాసిఫికేషన్ మోడల్స్ ఫర్ అక్యూరిటీ బ్రెయిన్ ట్యూమర్ డయాగ్నస్సెస్ అనే శీర్షికపై కుసుమ పరిశోధన పూర్తి చేశారు ఈ పరిశోధనలో మొదటి ట్యూమర్ను అత్యంత ఖచ్చితత్వంతో వేగంగా విశ్వసనీయంగా గుర్తించడానికి ఆధునిక మిషన్ లెర్నింగ్ లెర్నింగ్ సాంకేతికాలను ఉపయోగించి మెరుగైన వర్గీకరణ నమూనాలను అభివృద్ధి చేయడం జరిగింది ఈ పరిశోధన ఫలితాలు వైద్య రంగంలో మెదడు ట్యూమర్ నిర్ధారణలో గణనీయమైన మెరుగుదలకు దోహదపడతాయన్నారు కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరమ్మ భర్త శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు

## జేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్‌గా పాలెం మహేష్ బాబు ఎన్నిక



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** ఏపీ జేఏసీ జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కడప జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్‌గాయుటిఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం కడప నగరంలోని ఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా జేఏసీ సమా వేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, సెక్రటరీ జనరల్‌గా పాలెం మహేష్ బాబు లనుఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వైఫల్యం చెందిందని, హామీల అమలు సాధనకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి జేఏసీ కృషి చేస్తుందని తెలిపారు. ఐక్య పోరాటాల ద్వారానే ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు లబ్ధి చేకూరే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. యుటిఎఫ్ గా సమస్యల సాధనకు నిరంతరం పోరాడుతున్నామని, ప్రస్తుతం 110సంఘాలుకలిసిన జేఏసీతో కలవడం అందులో సెక్రటరీ జనరల్‌గా కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంఘాలను సమన్వయం చేసుకొని, సమస్యల సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# అన్నమయ్యలో ఆపరేషన్ వజ్రప్రహార్ విస్ఫోటనం

- మదనపల్లెలో 150 మంది పోలీసులతో కార్డన్ అండ్ సెర్చ్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్త డ్రగ్ నిర్మూలన స్పెషల్ డ్రైవ్ 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీసులు విజయం సాధించారు. గురువారం మదనపల్లెలోని డీఎస్పీ కార్యాలయంలోనిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జిల్లాలో జరుగుతున్న ముమ్మర తనిఖీల వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా చౌడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడులలో సుమారు రూ. 20,70,000 విలువైన నిషేధిత కూల్–లిప్ పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. మత్తు పదార్థాల సరఫరా వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించడంలో ఇది కీలక ముందడుగు ఆయన వెల్లడించారు.

మదనపల్లిలో నాకాబందీ...మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లి,కాట్లాటపల్లి రోడ్డు,రామిరెడ్డి లే అవుట్ ప్రాంతాల్లో అదనపు ఎస్పీ వెంకటాద్రి పర్యవేక్షణలో 150 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సాయంతో ప్రతి ఇంటిని,అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు,సస్పెక్ట్‌లను పిలిపించి వారి ప్రవర్తనపై గట్టి హెచ్చరికలు జారీ చేశారు. చిన్న దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. పునరావృతమైతే కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి,సింథటిక్ డ్రగ్స్,నిషేధిత పొగాకు ఉత్పత్తుల సరఫరాలో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలోనిషా పెంచామని,యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతా యని ఎస్పీ భరోసా నిచ్చారు. ఈ భారీ ఆపరేషన్లలో ప్రతిభ కనబరిచిన చౌడేపల్లి,మదనపల్లి పోలీసు సిబ్బందిని,ఈగల్ టీం సీఐ,వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# కోడికండ్ల అమరనాథ్ ఇంట సందడి చేసిన జనసేన నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఉద్యమి,సాధక్,ప్రధాత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మదనపల్లె పట్టణంలోని ఆర్.ఆర్ మినీ ఫంక్షన్ హాల్ నందు గురువారంఅటహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్,రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె.కె) హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన అనంతరం కూటమి నేత కోడికండ్ల అమరనాథ్ ఆహ్వానం మేరకు దేవత నగర్ నందు నూతనంగా నిర్మించిన ఆయన నివాసానికి శివ శ్రీనివాసరావుతోపాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,రాయలసీమ కో – కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం రాయల్,రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ జోగినేని మణి తదితరులు విచ్చేశారు. ముందుగా అతిథులకు అమరనాథ్ ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరనాథ్ నూతన గృహాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు. జనసేన పార్టీకి అమరనాథ్ సేవలు ఎంతో అవసరమని తెలిపారు. అనంతరంఅమరనాథ్ మాట్లాడుతూ జనసేన ప్రముఖులు తన నివాసానికి రావడం ఆనందంగా ఉందన్నారు. జనసేన సభ్యత్వ నమోదుతోపాటు పార్టీబలోపేతానికితనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిస్వార్ధ ప్రజాసేవకుడు ఏఎంసీ ఛైర్మన్ జంగాల శివరామ్

- మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్,డైరెక్టర్ల ప్రశంసలు
- టమోటా మార్కెట్లో ఘనంగా జన్మదిన వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఏఎంసీ ఛైర్మన్ జంగాల శివరామ్ రాయల్ నిస్వార్ధ ప్రజానాయకుడని ఏఎంసీ వైస్ ఛైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్లు,కూటమి నాయకులు బర్నేపల్లి రవికుమార్,సుబ్రహ్మణ్యం రెడ్డి, శామ లమ్మ, మునిరాజ,గడ్డం లక్ష్మీపతి,గ్రానైట్ బాబు, పురం నగేష్,రాజారెడ్డిలు ప్రశంసించారు. గురు వారం మదనపల్లె టమోటా మార్కెట్ కార్యాల యంలోని ఏఎంసీ ఛైర్మన్‌ఛాంబర్‌లోవైస్‌ఛైర్మన్ ఆంజ నేయులు ఆధ్వర్యంలో ఛైర్మన్ జంగాల శివరామ్ రాయల్ పుట్టిన రోజు,పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జంగాల శివరాంను దుశ్శాలువతో సన్మానించి, పుష్ప గుచ్చాలు అందించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలి యజేశారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించి ఆత్మీయత చాటుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ నేత జంగాల శివరామ్ రాయల్ అందరివాడుగా గుర్తింపు పొం దరని కొనియాడారు. రైతు పక్షపాతిగా టమోటా రైతులకు మేలు చేయడానికి తనవంతు కర్తవ్యంగా ఉన్నతాధికారులనుకలిసి రైతాంగానికి మేలుచేసే చర్యలు చేపట్టారనిపేర్కొన్నారు. అందరిని కలుపు కుని టమోటామార్కెట్‌ప్రక్షాళనకోసంచేస్తున్న ప్రయత్నాలు అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీసభ్యులు,కూటమినాయకులు పాల్గొన్నారు.

# కల్తీ పాలు నివారణకు ఆకస్మిక తనిఖీలు

పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.ఎన్.ఎ. శ్రీనివాసులు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని రామన పల్లె, చెన్నూరు గ్రామాల్లోని పాల సేకరణ కేంద్రాలను పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్.ఎ.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రాజమహేంద్రవరంలో కల్తీ పాలు ఘటన వెలుగులోకి రావడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలు చిక్కదనం కోసం మరియు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు కొందరు రసాయనాలు కలుపుతున్నారన్నారు. కొంతమంది రైతులు అధిక దిగుబడి కోసం ఆక్సిటోసిన్ ఇంజక్షన్లు వాడుతున్నారని వాటి వాడకం వల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. కల్తీ పాలు వాడటం వల్ల పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని తెలిపారు. పాలు చిక్కదనం కోసం వాడే యూరియా కారణంగా మూత్రపిండాలు,మూత్రాశయందెబ్బతినేప్రమాదం ఉందన్నారు. అలాగేపాలుఎక్కువకాలం నిల్వ ఉండేందుకు కొంతమంది పాల వ్యాపారులు ఫార్మలిన్ ద్రావణం వాడుతున్నారని దీని వల్ల జీర్ణవ్యవస్థకు హాని కలుగుతుందని వివరించారు. జిల్లాలోని పశువైద్య శాఖ అధికారులందరూ పాల సేకరణ కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించి తగిన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. కల్తీకి పాల్పడే పాల సేకరణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పశువైద్యాధికారి డాక్టర్ కే.వినయ్ కుమార్ రెడ్డి, రామనపల్లె పశువైద్యాధికారి డాక్టర్ జె. ఎర్రపురెడ్డి, పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయలతో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిలో నాణ్యత ఎక్కడ..?



**నందలూరు మేజర్‌న్యూస్:** ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు పోయే రైల్వే మంత్రాంగం. నందలూరులో నిర్మించిన రైల్ అండర్ బ్రిడ్జి విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తారో అర్థం కానిపరిస్థితి.మంత్రంగాపనులనుచేసిన. కాం ట్రాక్టర్‌నేతప్రమాణాలు పాటించకుండానే పనులను పూర్తి చేశాడు అన్న విమర్శలు వెళ్లి వెతుకుతు న్నాయి. మండలంలో అధికారు లకు నాయకులకు ఎటువంటి సమాచారం లేకుండా ఈ నెల 12 న ఈ బ్రిడ్జ్ ను ప్రారంభించారు. మొదటి రోజు నుండే రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నీరు భారీగా



లీకేజ్ అవుతున్న ఎటువంటి చర్యలు కాంట్రాక్టర్ తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అలాగే వాహనాలు వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతల మయం గా ఉన్న దాని గురించి ఆలోచించలేదు. గతంలో ఉన్న ఆర్ యు బి కన్నా దారుణంగా ప్రస్తుతం నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి ఉందని పలు దఫాలుగా అధికారులకు సమస్యలు అర్జీల రూపంలో ఇచ్చిన ఎటువంటి ఫలితం దక్కక పోవడం గమనార్హం. ప్రజల సౌకర్యం నిర్మించిన ఈ రైల్వే అండర్ బ్రిడ్జి విషయంలో చాలావరకు కాంట్రాక్టర్‌తనచేతివాటంప్రదర్శించాడు అనడంలో సందేహం లేదు. మరి దీనికి సంబంధించిన అధికారులు పనులు పూర్తయినట్లు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో తెలియదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రైల్వే అండర్ బ్రిడ్జ్ కాలపరిమితి ఎన్ని సంవత్సరాలు నిలిచి ఉంటుందో చెప్పడం కూడా సాధ్యం కాదని స్థానికులు అంటున్నారు నిరంతరం గోడల్లో ఉంచి వస్తున్న డ్రైనేజీ నీరు వల్ల రోడ్డు మరియు కోడలు నెల రోజులకే పాచి పట్టి వాహనదారులు వెళ్లడానికి పూర్తి అసౌకర్యంగా మరియుపాదాచార్యులువెళ్లడానికి ఫుట్పాత్ లేకున్నా అధికారులు మాత్రం పనులు పూర్తయినట్లు కాంట్రాక్టర్కు అనుమతులు ఇవ్వడం గురించి ప్రజలులోగుట్టు పెరుమాళ్లు కెరుక అన్న చందంగా తయారయిందని చెవులు కోరుకుంటున్నారు . కాంట్రాక్టర్కు మరియు అధికారులకు మధ్య మంచి బేరం కుదిరిందా అన్న సందేహాలు లేక పోలేదు. సుమారురూపాయలు 6నుండి8 కోట్లతో నిర్మించిన ఈ రైల్ అండర్ బ్రిడ్జి నాణ్యత లోపాలు కొలలుగా దర్శనం ఇస్తున్నాయి. ఈ రైల్ అండర్ బ్రిడ్జ్‌లో ఏవైనా లోపాలు ఉంటే రైల్వే అధికారులకు తెలిపిన వారు వచ్చి వాటి నీ పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజులు పలుమార్లు సంబంధించిన అధికారులకు అర్జీలరూపంలోఇచ్చినప్పటికీవాటికి సంబంధించిన కాంట్రాక్టర్ కానీ అధికారులు కానీ వచ్చి పరిశీలించిన దాఖలాలు లేవని స్థానిక ప్రజలు

- తూతూ మంత్రంగా పనులతో ప్రారంభం
- నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- ఈ 12న ట్రైల్ రన్ అని ప్రారంభం
- డ్రైనేజీ నీరు లీకేజీ , రోడ్లు మొత్తం గుంతలు
- అధికారులకు సమస్యలు తెలిపినా దొరకని పరిష్కారం
- కాంట్రాక్టర్‌కు అధికారులకు బేరం కుదిరిందా అని ప్రజలు చొవ్వులు కోరుకుంటున్నారు



అంటున్నారు. ఈ రైల్వే అండర్ బ్రిడ్జ్ కింద రోజు సుమారు వందల సంఖ్యలో వాహనాలు మరియు పాదాచార్యులు రాకపోకలు సాగిస్తూ ఉన్నారు అదే సమయంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరు వహిస్తారు అని కూడా స్థానికులు అంటు న్నారు.గతవారంలోనందలూరునుండి రైల్వే కన్సల్టి ంగ్ సభ్యులు మురళి సీనియర్ డిఈఎన్ గుంటకల్ వారికి అర్జీ ఇవ్వడం జరిగింది. అందుకు ఆయన స్పందించి సంబంధిత అధికారులతో పరిశీలించి లోపాలను సరి చేస్తామని హామీ అయితే ఇచ్చారు. కాలం గడిచే కొద్దీ ప్రజల్లో భయాందోళనలు తగ్గించే ప్రయత్నం చేయాలని స్థానికంగా ఉన్న ప్రజలు నాయకులు కోరుకుంటున్నారు

# శనగకొనుగోలు కేంద్రన్ని పరిశీలించిన జిల్లా అధికారి చంద్ర నాయక్



**తొండూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లెల కొనుగోలు కేంద్రం కు జిల్లా అధికారి చంద్రనాయక్ ఆకస్మిక తనిఖీనిర్వహించారు రైతులకు కొను గోలువిషయంలోఎటువంటిసమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు తొండూరులోని ప్రకృతి వ్యవసాయం సంబంధించి జీవ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు మరియు రైతు సేవ సిబ్బందికి ఈ పంట నమోదు ఈకేవైసిత్వరగాపూర్తి చేయాలని సూచించారు ఇందులో భాగంగా రామ్మోహన్ రెడ్డి వ్యవసాయసంచాలకులు ముద్దనూరుతొండూరుమండల వ్యవసాయ అధి కారిరాజు,రామానుజన్‌రెడ్డి,కృష్ణారెడ్డివ్యవసాయఅధికారులు హాజరయ్యారు



# బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

### – సహాయక కార్మిక అధికారి ఎల్.పావని



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** బడి ఈడు పిల్లలు బడుల్లోనే ఉండాలని, కార్మికులుగా వినియోగించుకుంటే కఠిన చర్యలు తప్పవని కమలాపురం సహాయ కార్మిక అధికారి ఎల్.పావని హెచ్చరించారు. గురువారం స్థానిక పట్టణ పరిధిలోనీ పలు దుకాణాలను, హోటలను, మెకానిక్ షాపులను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల కార్మికులను పనులకు నియమించుకుంటే యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.ఇతర షాపులలో బాల కార్మికులు పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా బాల కార్మికులు ఉంటే తమకు సమాచారం అందించాలని అన్నారు. పల దుకాణ యజమానులకు కార్మిక చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ ఎన్జీవో వాణి, స్థానిక మహిళా పోలీసులు భార్గవి, సుకన్య లు పాల్గొన్నారు.

# బబ్లు గిఫ్ట్ షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తోట శ్రీనివాస్ ధీరజ్



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేటలో ఎంత పేరుగాంచిన బబ్లు ఆర్ట్స్ అధినేత భార్గవ్ చంద్ర రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డులో బబ్లు గిఫ్ట్స్ షాపును గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా తోట శ్రీనివాస్ ధీరజ్ షాపును సందర్శించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజంపేట పట్టణంలో అతి చిన్న వయసులో బబ్లు ఆర్ట్స్ అనే ఒకస్టిక్కరింగ్‌షాపునుప్రారంభించి అంచలంచలుగా ఎదుగుతూ బబ్లువాట్స్ అనేది ఒక బ్రాండ్ గా మారిందన్నారు అదే స్ఫూర్తితో ఇటీవలే రాజంపేట బైపాస్ రోడ్డులో బబ్లు గిఫ్ట్ షాపును ప్రారంభించక నేడు అదే కోవలో రాజంపేట పట్టణంలో ఆర్ఎస్ రోడ్డులోమరొక బబ్లు గిఫ్ట్ షాపును ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు బబ్లు ఆర్ట్స్ అధినేత భార్గవ చంద్ర యువతకు ఎంతో స్ఫూర్తిదా యకంగా ఉంటూ కష్టాన్ని నమ్ముకున్న తాను బబ్లు స్టిక్కరింగ్ షాపులను గిఫ్ట్ షాపుల్లోనూ కస్టమర్లకు ప్రజలకు అతి తక్కువ ధరలకు అందిస్తున్నారని ఆయన తెలియజేశారు భార్గవ్ చంద్ర ఇలాగే అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నా మనిఆయనభార్గవ్‌చంద్రకుఅభినందనలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి తోట వెంకట్, స్నేహితులు పాల్గొన్నారు

# బడ్జెట్‌లో ప్రొద్దుటూరుకు మొండి చేయి

### అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు నిల్ – ఇర్ఫాన్ భాష

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో కడప జిల్లా ప్రొద్దుటూరుకు అభివృద్ధి పనుల కోసం ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయిం చకపోవడం బాధాకరమని కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం యునాని వైద్య కళాశాలకు మాత్రమే పరిమిత కేటాయింపులు జరిగాయని తెలిపారు. మంచినీటి సరఫరా, పారిశుధ్యం, ప్రధాన కాలువల ఆధునీకరణ, పూడికతీత వంటి కీలక పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు ఛానల్1, ఛానల్2తో పాటు మదూరు, దొరసానిపల్లె, కొత్తపల్లె కాలువల అభివృద్ధి అత్యవసరమని అన్నారు. మార్కెట్ అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయినట్లు పేర్కొ న్నారు.బడ్జెట్‌సమావేశాల్లో అయినా ప్రొద్దుటూరుకు తగిన నిధులు లభిస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమల స్థాపనపై కూడా బడ్జెట్‌లో స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల సమస్యలు మాత్రం మారడం లేదని ఆయన విమర్శించారు.ప్రతి వార్డులో మంచినీటి సమస్యలు కొనసాగుతున్నాయని, ముందుగా పాత పైప్‌లైన్‌ల పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 350



పడకల ఆసుపత్రి ఉన్న ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీ రాకపోవడం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిర్లక్ష్యం వలననే జరిగిందని ఆరోపించారు. రాచమల్లు సమక్షంలోనే ఆ మెడికల్ కాలేజీని వారి సొంత నియోజకవర్గమైన పులివెం దులకు తరలించారని విమర్శించారు.ప్రస్తుత ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అసెంబ్లీలో పట్టణ సమస్యలపై గళం వినిపించి ప్రొద్దుటూరుకు తగిన నిధులుసాధించాలనికోరారు.రాజకీయ భేదాభిప్రా యాలను పక్కనబెట్టి ప్రజల ప్రాథమిక అవసరాలు, యువత ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి చేశారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తల పవన్ కుమార్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నాయకత్వంలో నూతనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తల పవన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగాఆయనమీడియాతో మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆది నారాయణ రెడ్డి,కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత విస్తరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బత్తుల పవన్ కుమార్ ను పలువురు కలిసి పదవి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు

# మాచిరెడ్డిపల్లిలో వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 30వ వార్షిక బ్రహ్మోత్సవాలు



- ఫిబ్రవరి 27 నుంచి మార్చి 2 వరకు శాస్త్రోక్తంగా మహోత్సవాలు
- హోమాలు పూజలు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వేడుకలు
- జిల్లా నలుమూలల నుంచి భక్తులకు ఆహ్వానం
- మాచిరెడ్డిపల్లిలో బ్రహ్మోత్సవాలకు ఘన ఏర్పాట్లు
- శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కృపాకటాక్షాల కోసం భక్తుల రాక
- నాలుగు రోజుల పాటు శాస్త్రోక్త మహోత్సవాలు
- నృసింహ హోమాలు, సహస్రనామ పారాయణం విశేషం
- మహిళలతో సామూహిక లక్ష్మీపూజ నిర్వహణ
- యువత కోసం కోలాటం, భజన పోటీలు
- రాతిదూలం ఈడ్చే పోటీలు ఆకర్షణ
- కళ్యాణ మహోత్సవం వైభవంగా
- హైదరాబాద్ కళాకారులతో పాటకచేరి
- ప్రజలకు ప్రత్యేక ఆహ్వానం – పుత్తా



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మాచిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి 30వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27వ తేదీ శుక్రవారం నుంచి మార్చి 2వ తేదీ సోమవారం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అర్చకులు తెలిపారు, వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండల పరిధిలోని ఈ పుణ్యక్షేత్రంలో స్వస్తిశ్రీ విశ్వావాసు నామ సంవత్సరం ఉత్తరాయణం పాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా బ్రహ్మోత్సవాలుప్రారంభమైశుద్ధచతుర్దశి వరకు కొనసాగనున్నాయి, శుక్రవారం ఉదయం 9 గంటల 5 నిమిషాలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారికి మహాభిషేకం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి, సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు భగవద్విగ్నాపన యజమాన సంకల్పం సభ అనుజ్ఞ విష్వక్సేనారాధన భగవత్పుణ్యాహ వచనం మహాసంకల్పం రుత్విగ్వరణం రక్షాబంధనం వాస్తుశుద్ధి యాగశాల ప్రవేశం అంకురార్పణ అఖండ దీపస్థాపన మంటపపూజధ్వజపీఠపూజ ధ్వజారోహణం మృత్సంగ్రహణం అంకురారోహణం అగ్నిప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయి, శనివారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు భగవన్నృసింహ మూలమంత్ర నృసింహ గాయత్రి అనుష్టుప్ మంత్రజపం అగ్నిప్రతిష్ట ప్రధాన కలశస్థాపన చక్రాధివాసం వాసుదేవ ద్వాదశాక్షర ఆయుత హోమం నృసింహ మూలమంత్ర గాయత్రి అనుష్టుప్ మంత్రహోమం పంచసూక్త హోమం పూర్ణాహుతి శాత్తుమోర నిర్వహించబడతాయి, సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుంచి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చతుస్థానార్చన అష్టోత్తర శతవార పురుషసూక్త హోమం శాత్తుమోర జరుగుతాయి. అదే రోజు ఉదయం 9 గంటలకు కోలాటం పోటీలు రాత్రి 9 గంటలకు రంగస్థల పద్యాల పోటీలు నిర్వహించబడతాయి, ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రభాత పూజ మూలమంత్ర జపం నవగ్రహ జపం గణపతి హోమం శ్రీసూక్తం పురుషసూక్తం నారాయణసూక్త హోమాలు శ్రీ లక్ష్మీ నరసింహ మంత్ర సంపుటిత సుదర్శన హోమం నైవేద్యం మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు చతుస్థానార్చననృసింహసహస్రనామ హోమం పూర్ణాహుతి శాత్తుమోర అనంతరం సుహాసినులతో లక్ష్మీపూజ కుంకుమార్చన నిర్వహించబడుతుంది. మహిళలు సామూహిక లక్ష్మీపూజలో పాల్గొని కుంకుమార్చన చేయించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు, రాత్రి 9 గంటలకు తాళం భజన పోటీలు నిర్వహించబడతాయి. భజన బృందాలు గంట ముందుగా దేవస్థానంలో పేర్లు నమోదు చేసుకోవాలి. అదే రోజు ఉదయం 9 గంటలకు ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు జరుగుతాయి, సోమవారం ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన లక్ష్మీ నరసింహ మూలమంత్ర గాయత్రి అనుష్టుప్ మంత్ర మంత్రరాజ పదస్తోత్ర శతాక్షర సర్వరక్షాకర నృసింహ మంత్ర హోమాలు మహావ్యాహృతి హోమం ప్రాయశ్చిత్త హోమం



మాచిరెడ్డిపల్లిలోని బ్రహ్మోత్సవాలకు భక్తులందరికీ ఆహ్వానం



రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి..

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

నిర్వహించబడతాయి, ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య మహా పూర్ణాహుతి అవబృథం విశేషారాధన శాత్తుమోర జరుగుతుంది, ఉదయం 9 గంటలకు చెక్కభజన పోటీలు నిర్వహించబడతాయి, భజన సంఘాలు దేవస్థానంలో పేర్లు నమోదు చేసుకోవాలి, ఉదయం 10 గంటల 20 నిమిషాలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణమహోత్సవంవైభవంగా జరుగుతుంది, బ్రహ్మోత్సవాల రోజుల్లో అన్నప్రసాద వితరణ నిరంతరం కొనసాగుతుంది,ఉదయం8 గంటలకు సేద్యపు వృషభరాజ్యములచే రాతిదూలం ఈడ్చే కార్యక్రమం జరుగుతుంది, ఉదయం 7 గంటలకు చీట్లు తీయబడతాయి, న్యూ కేటగిరీ ఎద్దుల విభాగంలోమధ్యాహ్నం3గంటలకు రాతిదూలం ఈడ్చబడుతుంది, సోమవారం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కళాకారులచే పాటకచేరి కార్యక్రమం నిర్వహిం చబడుతుంది, బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం తాగునీరు విద్యుత్ పార్కింగ్ తదితర సౌకర్యాలు విస్తృతంగా కల్పించినట్లు దేవస్థాన కమిటీసభ్యులు తెలిపారు, కమలాపురం నియోజకవర్గంతో పాటు కడప జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు, భక్తులంతా హాజరై స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని నిర్వాహకులు ఆహ్వానించారు..

## పాడి రైతుల సంక్షేమమే – కూటమి ప్రభుత్వ ధ్యేయం

– తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల,పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు సిద్ధవటం మండలం, మూలపల్లె గ్రామం నందు పర్యటిస్తూ నూతనంగా నిర్మించిన నాలుగు గోకులం షెడ్లను అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం,పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను,పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లా డుతూ పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వంపనిచేస్తుందనిచమర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర డైరెక్టర్,డాక్టర్ నాగూరి వీరభద్రుడు,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, రాజశేఖర్,సింగల్ విండో అధ్యక్షులు, దారపునేని దశరథ రామానాయుడు,నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్,జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రామ చంద్ర,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి,టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగ మునిరెడ్డి,మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్,సింగల్ విండో డైరెక్టర్,బాలిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు,జవహర్ భాష,మల్లు సంజీవరెడ్డి,మాజీ మండల కన్వీనర్,మామిడి సుబ్బారెడ్డి,నియోజవర్గ బీసీ నాయకులు,కాడే చెంచయ్య నాయుడు,మండలక్లస్టర్ఇంచార్జ్,దారపునేనిరాజా నాయుడు, మల్లు వెంకటసుబ్బారెడ్డి,సర్పంచి ప్రతినిధి ఓబులయ్య,వెంకటేష్, భాస్కర్ రెడ్డి,మండల కో కస్టర్,శంకర్ రెడ్డి,గాలి సుబ్బయ్య యాదవ్,నియోజవర్గమహిళాలీడర్కోటపాటిసుబ్బమ్మ, సుబ్బారెడ్డి, నాగభూషణం నాయుడు, మామిడి రమణారెడ్డి, బాలినేని సుబ్బరాయుడు, కాడే శ్రీనివాస నాయుడు, ఓబులేష్ నాయుడు, ఏపీఓ,నరసింహులు,సిద్ధవటం ఎస్ఐ, హారిక, హెడ్ కానిస్టేబుల్, అంజి నాయక్, వీఆర్వో, గౌస్ పీర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జల హారతి కార్యక్రమానికి బురద పూయడం దిగజారుడుతనం

**రాజంపేట, మేజర్ న్యూస్;** జల హారతి మంచి కార్యక్రమం అని, అలాంటి కార్యక్రమానికి కూడా బురద పూయడం రాజకీయ దిగజారుఖానికి నిదర్శనమని,పేరుకే మన్నూరు చెరువు అని ఉండేది పెద్ద కారంపల్లి పంచాయతీలో అని,కూటమి ప్రభుత్వంలో అన్ని కులాలకి సమ ప్రాధాన్యం ఉంటుందని,అపోహలు సృష్టించడమే వైసీపీ నాయకుల పనిగా మారిందని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలలోభాగంగారాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో కాలువలలో పూడికతీత చేసి, చెయ్యురు నుంచి నీటిని ఎగ్గట్టడం ద్వారా మన్నూరు చెరువుకు పూర్తిస్థాయిలో జలకళ సంతరించుకుందనీ, ఒక పత్రికలో వచ్చిన అవాస్తవాలకు కౌంటర్‌గా మన్నూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడమడకల కుమార్, జనసేన నారదాసు రామచంద్ర మాట్లాడుతూ అక్కడ ఏర్పాటుచేసిన వేదికపై తాను ఉన్నానని, అలానే నీటి సంఘం చైర్మన్ జనసేన పార్టీకి చెందిన నారదాసు రామచంద్ర, పలువురు మన్నూరుకు చెందిన అన్ని కులాల కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇడిమడకల కుమార్, నీటి సంఘం చైర్మన్ నారదాసు రామచంద్ర, మాజీ కౌన్సిలర్ చిన్నయ్య, మధు పాల్గొన్నారు.



# కూల్ డ్రింక్స్... త్రాగితే అనేక అనారోగ్య కారకాలు

**▪ మధుమేహం, ఊబకాయం ముప్పు ▪ మెటబాలిజంపై తీవ్ర ప్రభావం ▪ శరీర వ్యవస్థ అస్తవ్యస్థం**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చాలామంది ఎండలకు తాళలేక కూల్ డ్రింక్స్ తాగుతుంటారు. హమ్మయ్య ఇప్పుడు హాయిగా ఉందంటూ ఉపశమనం పొందుతారు. కానీ కృత్రిమంగా తయారు చేసిన శీతల పానీయాలు ఒంట్లో వేడి నుంచి ఉపశమనం కల్పించడానికి కొన్ని క్షణాలు మాత్రమే సాయపడుతాయి. తీయగా, చల్లగా ఉండే పానీయం గొంతులోకి దిగగానే వేడి నుంచి తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది. అందుకే ఎండ ఎక్కువగా ఉంటే ఎక్కువ మంది శీతల పానీయాలను కోరుకుంటారు. అయితే ఇలా ఎండ నుంచి ఉపశమనం కోసం శీతల పానీయాలు తీసుకోవడం మంచిది కాదని, కొన్ని సందర్భాల్లో తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. గుండె దడ ఉన్న వారు ఎండ నుంచి ఉపశమనం కోసం ఇలా చల్లటి పానీయం తీసుకోవడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని అధ్యయనకారులు తెలిపారు. భారత దేశానికి చెందిన కార్డియాలజిస్టులు కూడా ఈ అధ్యయన ఫలితాలతో ఏకీభవిస్తున్నారు. జనం చల్లటి, తీపి పానీయాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూకే బయో బ్యాంక్‌లోని 2,00,000 మంది పార్టిసిపెంట్స్‌పై పరిశోధన చేసి వెల్లడించిన ఆరోగ్య డేటా మనకు ఒక మేల్కొలుపు అనే చెప్పాలి. ఎందుకంటే వారానికి రెండు లీటర్ల కంటే ఎక్కువ శీతల పానీయం తీసుకునే వారి హార్ట్ బీట్ లయ తప్పినట్లు ఈ పరిశోధనలో వెల్లడైంది. ఈ పరిస్థితి గుండెపోటుకు దారితీసే ప్రమాదం ఉందని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.

అధ్యయన ఫలితాలు...అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌కు చెందిన 'సర్క్యులేషన్: అరిథ్మియా అండ్ ఎలక్ట్రోఫిజియాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ఎంతో ముఖ్యమైన ఫలితాలను వెల్లడించింది. కృత్రిమంగా తయారుచేసిన శీతల పానీయాలను వినియోగానికి, గుండె దడ పెరగడానికి మధ్య సంబంధం ఉందని ఈ అధ్యయనం తేల్చింది. యూకే బయో బ్యాంక్ లోని 2,00,000 మందికిపైగా పార్టిసిపెంట్స్‌ను పరిశోధకులు తమ అధ్యయనానికి ఎంచుకున్నారు. అధ్యయనానికి ముందు వారిలో ఎవరికీ గుండె దడ లేదు. ఒక దశాబ్దంపాటు పార్టిసిపెంట్స్ డైట్ సమాచారాన్ని, జన్యుసంబంధ డాటాను జాగ్రత్తగా పరిశీలించారు. వారిలో 9,362 గుండె దడ కేసులు నమోదయ్యాయి. అసలు కూల్ డ్రింక్సే తాగని వాళ్లతో పోలిస్తే వారానికి రెండు లీటర్ల కంటే ఎక్కువ ఆర్టిఫిషియల్ కూల్ డ్రింక్స్ తీసుకునే వారిలో గుండె దడ రిస్క్ 20 శాతం ఎక్కువగా ఉంది. అయితే వారానికి అంతే మోతాదులో ఆర్టిఫిషియల్ డ్రింక్స్ కాకుండా సహజంగా చక్కెర కలుపుకుని చేసుకున్న కూల్ డ్రింక్స్ తాగిన వారిలో గుండె దడ రిస్క్ కేవలం 10 శాతం ఎక్కువగా నమోదైంది. అయితే ఇందుకు విరుద్ధంగా వారానికి ఒక లీటరు లేదా అంతకంటే తక్కువగా పండ్ల రసాన్ని తీసుకునే వారిలో గుండె దడ రిస్క్ 8 శాతం తగ్గినట్లుగా పరిశోధనలో తేలింది. దీన్ని బట్టి కృత్రిమంగా తయారయ్యే శీతల పానీయాల కంటే సహజ పానీయాలు గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిదని అర్థమవుతుంది. ఈ అధ్యయన ప్రధాన రచయిత నింగ్జియాన్ వాంగ్ పానీయాల ఎంపికలో జాగ్రత్త వహించడం ఎంత అవసరమో నొక్కిచెప్పారు. కృత్రిమ, చక్కెరతో చేసిన తీపి పానీయాలను తగ్గించడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. టైప్ 2 డయాబెటిస్, స్థూలకాయం ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారు కృత్రిమ కూల్ డ్రింక్స్ తీసుకుంటే గుండె దడ ప్రమాదం ఇంకా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.

ఈ అధ్యయనం భారత్‌కు కీలకం: నిపుణులు దుష్ప్రభావాలు కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) తరచుగా తాగడం వల్ల అధిక బరువు, టైప్ 2 మధుమేహం, దంతక్షయం మరియు కాలేయ సమస్యలు (ఫ్యాటీ లివర్) వచ్చే అవకాశం ఉంది. వీటిలోని అధిక చక్కెర, ఫాస్ఫోరిక్ యాసిడ్ ఎముకలను బలహీనపరుస్తాయి మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఇవి జీర్ణక్రియపై ప్రభావం చూపి, గ్యాస్, ఎసిడిటీకి కారణమవుతాయి.

కూల్ డ్రింక్స్ వల్ల కలిగే ప్రధాన దుష్ప్రభావాలు: అధిక బరువు మరియు ఊబకాయం:లి కూల్ డ్రింక్స్‌లో ఉండే అధిక కేలరీలు, చక్కెర శరీరంలో కొవ్వుగా మారి వేగంగా బరువు పెరిగేలా చేస్తాయి.టైప్ 2 డయాబెటిస్:లి నిరంతరం చక్కెర పానీయాలు తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగి, మధుమేహం వచ్చే ప్రమాదం 20% కంటే ఎక్కువ పెరుగుతుంది.దంతాలు మరియు ఎముకల బలహీనత:లి సోడాలోని పాస్ఫోరిక్, కార్బోనిక్ ఆమ్లాలు దంతాల ఎనామిల్‌ను దెబ్బతీస్తాయి. అంతేకాకుండా, ఇవి శరీరంలో కాల్షియం శోషణను తగ్గించి, ఎముకలను పెళుసుగా మారుస్తాయి.కాలేయ సమస్యలు: కూల్ డ్రింక్స్‌లో ఉండే ఫ్రక్టోజ్ అధికంగా ఉండటం వల్ల నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య రావచ్చు. గుండె సంబంధిత వ్యాధులు: చక్కెర శాతం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ పెరిగి గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.జీర్ణక్రియ సమస్యలు: కార్బోనేషన్ మరియు అధిక చక్కెర వల్ల గ్యాస్, ఎసిడిటీ మరియు కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.పోషకాహార లోపం: పోషకాలు లేని ఈ పానీయాలను తాగడం వల్ల కడుపు నిండినట్లు అనిపించి, మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుంది.

# దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం

**టిడిపి నాయకులు షేక్ అమానుల్లా**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని 27వ డివిజన్ గౌస్ నగర్ లో తెలుగుదేశం పార్టీ 27వ డివిజన్ ఇంచార్జ్ షేక్ అమానుల్లా ఆధ్వర్యంలో నిరుపేదలకునిత్యవసర సరుకులుపంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్‌మాసంలో నిరుపేదలకు దాన ధర్మాలు చేయ డం ఎంతో పుణ్యం అని అన్నారు.రంజాన్ మాసం అంటే నిరుపేదల ఆకలి ఎలా ఉంటుందో అని తెలియజేస్తుందన్నారు. ఉన్నత స్థాయి ఉన్న వారు ప్రతి ఒక్కరు నిరుపేదలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో జనం కోసం క్రీడా విద్యా సాంస్కృతిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లయన్ పటాన్ ఖాదర్ బాషా,నారాయణ, షారుక్,కరిముల్లా ,షఫీవుల్లా షేక్ పాల్గొన్నారు.

# మాదిగ వాడ అభివృద్ధి పై మీనమేషాలు



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని మోడంపల్లి మాదిగ వాడపై మున్సిపల్ అధికారులు మీన మేషాలు లెక్కించడం తగదని ఎపి ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎ సుధాకర్ మాదిగ తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న 16వ వార్డు మోడంపల్లి మాదిగ వాడ లో ఎన్నో సంవత్సరాలుగా పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం వల్ల మురుగు నీరు వీధుల గుండా ప్రవహిస్తుంది అని తెలిపారు. వాడలో అందరూ మాదిగ కులస్థులు ఉండటం వల్ల సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వీధులలో పందుల సంచారం, కుక్కల బెడద అధికంగా ఉందన్నారు. సరిగ్గా రోడ్డు లేదని దానికి తోడు మురుగు నీరు, వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయి అధ్వాన్నంగా తయారైంది అన్నారు. సోమవారం కడప కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ ద్వారా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామని వివరించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కొత్తపల్లి యల్లయ్య, నాగేశ్వరరావు, పూజారి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో ఘనంగా చిన్నారి రిషిక జన్మదిన వేడుకలు

**– వృద్ధులు,దివ్యాంగులైన చిన్నారులకు అన్నవితరణ**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు మడకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి.ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ వై.పి.ఉష రాణి మనుమరాలు బెంగళూరు నగరంలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి,డాక్టర్ అరవిందా రెడ్డి కుమార్తె చిన్నారి రిషిక జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా దివ్యాంగులు,వృద్దులు రిషికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం దివ్యాంగులకు,వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వై.టీ ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ వై.పి.ఉష రాణి,డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి మరియు డాక్టర్ అరవిందా రెడ్డి ప్రతి సంవత్సరం తన కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలను వెలుగు సంస్థ నందు జరుపుకోవడం మాకెంతోసంతషంగా ఉందనీ,అదేవిదంగా వెలుగు సంస్థకు అనేక విధాలుగా సహాయ, సహాకారాలను అందజేస్తున్న వీరికి,వీరి కుటుంబ సబ్యులకు కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలోయం.ఉదయ్‌మోహన్ రెడ్డి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత ,వెలుగుసిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఇటీవల నీటి కాలువలో పడి మృతి చెందిన ముడమాల కాలనీ కి చెందిన సతీష్ మరియు గుండాపురం రాజ కాలనీకి చెందిన ఓబులేసు కుటుంబాలను ఇవాళ మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా వారి ఇరువురు కుటుంబాలకు చెరో 50,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించటం జరిగింది. అలాగే వీరి ఇద్దరి మరణాల మీద వారి కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేయగా, వెంటనే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గారితో ఫోన్ లో మాట్లాడి, దర్యాప్తు నిష్పక్షపాతంగా, త్వరగతిన పూర్తి చెయ్యాలని ఆయన కోరారు.అలాగే బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు



# బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో పాల కేంద్రాల్లో కొనసాగుతున్న తనఖీలు

**బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి**



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పురపాలక సంఘ పరిధిలో పాల కేంద్రాల్లో గురువారంమున్సి పల్ కమిషనర్ శ్రీ నరసింహా రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల కేంద్రాలలో ఎకో మిల్క్ అనలైజర్ మీటర్ ద్వారా రీడింగ్ లను తెలియజేస్తుందిచెక్ చేసుకుంటూ , నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మంచి సేవలు అందిస్తున్న పాల కేంద్ర యజమాని శ్రీ లక్ష్మయ్య ను కమీషనర్ నరసింహారెడ్డి అభినందించి సన్మానించారు.అదే సమయంలో సిద్ధవటం రోడ్‌లోని మరికొన్ని ప్రాంతాల్లో పాలలో నీళ్లు కలిపినట్లు గుర్తించి సంబంధిత వ్యాపారులకు కఠినంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన పాలు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు.పాలు పితికేట ప్పుడు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని కమిషనర్ సూచించారు. పాలు పితికే సమయంలో చేతులు, పాత్రలు, పాల డ్రమ్ములు శుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రత పాటించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చుని తెలిపారు.ఇకపై ప్లాస్టిక్ కవర్లలో పాలు పోయకుండా, పర్యావరణ హితమైన మార్గాలను అనుసరిస్తామని పాల వ్యాపారులు కమీషనర్ హామీ ఇచ్చారు.రేపటి నుండి ఈ చర్యలు అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు.పట్టణ ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందేలా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని మున్సిపల్ కమిషనర్ శ్రీ నరసింహా రెడ్డి వెల్లడించారు.

# గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ నల్లకన్ను

– ఆయన జీవితం నేటి యువతకి ఆదర్శవంతం – ఘన నివాళులర్పించిన సిపిఐ నాయకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు నాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ ఆర్.నల్లకన్నుకి గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబ,మురళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక సంస్కర్త, ఆదర్శవంతుడు,వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార ఆర్.నల్లకన్ను మరణం కమ్యునిస్టు పార్టీకి తీరని లోటన్నారు.నల్లకన్ను మరణం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో,కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక శకానికి ముగింపు పలికిందన్నారు.



నల్లకన్ను తమిళనాడులోని ప్రస్తుత తూత్తుకుడి జిల్లా తురువైకుంటంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారని,ఆయన అన్యాయం, అసమానత,వలస పాలకుల అనుచవేతలను ప్రశ్నించడంపై చిన్నతనంలోనే ఆకర్షితులయ్యారని, చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమం, కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి,బ్రిటిష్ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలలో చురుగ్గా పాల్గొన్నారన్నారు.నల్లకన్ను తన రాజీలేని రాజకీయ కార్యకలాపాల కోసం తీవ్రమైన అణచివేతను ఎదుర్కొన్నారని,ఏడేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించారన్నారు.అతని కష్టాలు,జైలు జీవితం అతని సైద్ధాంతిక విశ్వాసం అణగారిన వర్గాల పట్ల నిబద్ధతను మరింతగా పెంచాయన్నారు.కామ్రేడ్ నల్లకన్ను తన నిరాడంబరత, నిష్కపటం,అవినీతి రహిత జీవితంతో సామాజిక, రాజకీయ వర్గాలలో అందరివాడిగా ఆదరణ పొందాడని కొనియాడారు.నేటి యువతకు కామ్రేడ్ నల్లకన్ను జీవితం ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డి శేఖర్,తిరుమలప్ప, దేవా,రవిలోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

సిపిఎం డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల, రంగసముద్రము పంచాయతీలలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా పట్టణ పరిధిలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాద్ మాట్లాడుతూ రోజురోజుకు జనాభా పెరిగి అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా జనాభాను బట్టి పోరుమామిళ్ల పట్టణంలో సులభౌ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేస్తే మహిళలకి పురుషులకి చాలా సులభతరంగా ఉంటుందని పేర్కొన్నారు. కమ్మవారిపల్లె నుండి మలకత్తవ వరకు రోడ్డుకు ఇరుపక్కల ఉన్నటువంటి స్థలాలలో కలెక్టర్ చొరవ తీసుకొని సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్‌చేశారు.ఇప్పటికే పట్టణంలో ఎక్కువ శాతం కార్మికులు , తోపుడు బండి ,పూల వ్యాపారులు, చేపల వ్యాపారులు, టీ అంగడి వ్యాపారులు, పాలవ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, స్కూటర్‌మెకానిక్ కార్మికులు, రకరకాల కార్మికులు, మధ్యతరగతి వ్యాపారులు వ్యాపార, ఉద్యోగ రీత్యా పల్లెల నుండి పట్టణానికి వచ్చే ప్రజల (మహిళలు, వృద్ధులు తదితరులు) సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్‌లు ఎంతగానో దుహ దపడతాయి. ఈ విషయాన్ని ఎంపీడీవో ప్రత్యేక చొరవ తీసుకొని ఉన్నతాధికారుల మరియు రాజకీయ నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు మండల నాయ కులు గుడెమె సోమయ్య సగిలి ప్రకాష్ కుశలూరి రవి షేక్ అలీ భాష పఠాన్ బడేపిరా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డ్రైవింగ్ స్కూల్స్‌పై రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో డ్రైవింగ్ స్కూల్స్ కార్యకలాపాల పై రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటి పై చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.గురువారం కడప జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో కారు,ఇతర ఫోర్ వీలర్ వాహనాలు నేర్చుకోవడానికి డ్రైవింగ్ స్కూల్స్ కు ప్రజలు వెళ్ళడం కరుగుతున్నదని అయితే ఇదే ఆసరాగా చూసుకొని డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యాలు ప్యాకేజీల కింద డ్రైవింగ్ లైసెన్సు ఇప్పిస్తామని కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా చేస్తున్నారన్నారు.కొన్ని స్కూల్స్‌లలో అనుభవం లేని బోధకులు అభ్యాసకులను తక్కువ సమయం వాహనాలనునడపామనిఒత్తిడిచేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయని అన్నారు.లైసెన్సు ఇప్పిస్తామని చెప్పి కనీస అవగాహన కోసం డ్రైవింగ్ స్కూల్ లో బోర్డులు,కంప్యూటర్లు వంటివి నిర్వహించకుండా రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు వంటివికనీస అవగాహన లేకుండా పంపిస్తున్నారని అన్నారు.ఇంతకు జిల్లా లో ఎన్నింటికీ అనుమతులు ఉన్నయో తెలియడం లేదన్నారు.విజయ నగరం, ఇతర జిల్లా లలో రవాణా శాఖ అధికారులు తనిఖీ నిర్వహించడం ద్వారా నిబంధనలు పాటించని స్కూల్ పై చర్యలు తీసుకున్న సంఘటనలు ఈ మధ్య కాలంలో జరిగాయన్నారు.కావున నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డ్రైవింగ్ స్కూల్స్ పై రవాణా శాఖా అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# ప్రమాదాల అంచున కలసపాడు బ్రిడ్జి

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కడప జిల్లా కలసపాడు మండలంలోని పురాతన ఎగువ సగిలేరు బ్రిడ్జి ప్రమాదాలకు అంచున ఉందని దానిపై ప్రభు త్వ అధికా రులు వెంటనే చర్యలు తీసుకొని తగిన మర మ్మత్తులు చేపట్టా ల్సిన ఆవశ్యకత ఉంది. వైఎస్ఆర్ కడప జిల్లా చివరి మండ లం కలసపాడు నుండి ప్రకాశం జిల్లా సరిహద్దు అయిన గిద్దలూరు ప్రాంతాన్ని కలుపుతూ ఉన్న రహదారి తారు రోడ్డు లో ప్రయాణికులు వాహనదారులు సదరు బ్రిడ్జిపైన ప్రయా ణం చేసేటప్పుడు భయంతో వణికి పోతున్నారు. సదరు బ్రిడ్జి ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించినప్పటికీ రాకపోకలు సజావుగా జరుగు తున్న బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ గాని కడ్డీల నిర్మా ణం గానీ కంచగాని లేకపోవడం వల్ల చీకటి పడితే ప్రయాణికుల గుండెల్లో అలజడి మొదలవుతుంది నిత్యం స్కూటర్లలో సైకిలలో ట్రాక్టర్లు జీవులు బస్సు లారీలు పాదచారులు ప్రయాణిస్తూ భయాందోళనకు గురవుతున్నారని సిపిఎం నాయకులు గురవయ్య. లాజరస్ వాపోతున్నారు. ఈ బ్రిడ్జికి అతి సమీపంలో ఐటీఐ కళా శాల, గీతాంజలి స్కూల్, విద్యార్థులు ఉద్యోగులుప్రతి నిత్యం తిరుగుతుంటారు, బ్రిడ్జి అనుకోని ఇరువైపులా పెట్రోల్ పంపులతో పాటు తెల్లపాడు రోడ్డు సెంటర్ నందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, కల్యాణ మండపం ఉన్నాయి అందువల్ల ప్రజలు ప్రతి నిత్యం సంచారిస్తుంటారు కాబట్టి సంబంధిత పంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు సదరు బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టి బ్రిడ్జికి ఇరువైపులా కంచ గాని, ప్రొటెక్షన్ వాలు గానీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీల కంచె పూర్తిగా దెబ్బ తినడంతో పలుదపాలు స్కూటర్లు, ట్రాక్టర్లు, పశువులు జంతువులు బ్రిడ్జి పైనుండి నీళ్లలో పడిన



సందర్భాలు ఎన్నో ఉన్నాయి, ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బ్రిడ్జికి ఇరువైపులా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరక ముందే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి ప్రయాణికుల ప్రజల పశువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిపిఎం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కారు లాజరస్ మండల అధ్యక్షుడు కారు ఎజ్రా ఉపాధ్యక్షుడు కారు నతనల్ సుదర్శన్ గురయ్యా నాయకులు పెద్దిటి ఏసు రత్నం మండల ఆవాజి కమిటీ అధ్యక్షుడు షేక్ నాగూర్ వలి డిమాండ్ చేశారు

# ఎన్‌టిఎఫ్ వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసిన నాయకులకు కృతజ్ఞతలు

కడప జిల్లా ఎన్‌టిఎఫ్ అధ్యక్షులు గంగాధర్



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ పదవ వార్షికోత్సవ వేడుకలకు విజయవాడకు విచ్చేసి విజయవంతం చేసిన కడప జిల్లా ఎన్‌టిఎఫ్ నాయకులకు, కార్యకర్తలకు, గిరిజనులకు ఎన్‌టిఎఫ్ కడప జిల్లా అధ్య క్షులు కాలింగిరి గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మును ముందు ఫెడరేషన్ పిలుపుకు సహకరించి, గిరిజనుల హక్కుల సాధనకు ప్రతి గిరి జనులు ముం దుండాలని ఆయన కోరారు.

## రేపు ఎస్వీడిసిలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమం లోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామని సైన్స్ క్లబ్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ వంశీకృష్ణ, జనరల్ సెక్రటరి అల్లాబకష్, జిల్లా కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఉదయం 9-30 గంటలకు ప్రారంభ సమావేశం, ప్రతిభా పరీక్ష నిర్వహణ, మధ్యాహ్నం 2-30కు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చాపాడుఎంఈఓ2వంశీకృష్ణ,డిఈఓషంషోద్దిన్, ప్రొద్దుటూరు ఉపవిద్యాశాఖాధికారి మీనాక్షి, కడప ఉపవిద్యాశాఖాధికారి రాజగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ, ప్రొద్దుటూరు ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి పాల్గొంటారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు.

# ఆత్మవిశ్వాసమే విద్యార్థిని బలం

– నాసో పరీక్షలో భాష్యం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**పులివెందుల మేజర్‌న్యూస్:** ఇటీవల నిర్వహించిన నాసో (ఎన్ఏఎస్ఓ )పరీక్షలో భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. రెండో తరగతి చదువుతున్న మహమ్మద్ రఫీ కుమార్తె మెహరీన్ అంజు రాష్ట్ర స్థాయిలో 98వ ర్యాంకు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన ఆమె కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకం కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయి.అదేవిధంగా, మరో 11 మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించడంపాఠశాల శ్రద్ధా,శ్రమలకునిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను అభినందిస్తూ భాష్యం ప్రిన్సిపల్ షాహిన్, హెడ్‌మిస్ట్రెస్ శ్రీలక్ష్మి, కడప జోనల్ ఇన్‌చార్జ్ ఉమాదేవి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులోమరిన్నిఉన్నతశిఖరాలుఅధిరోహించాలని ఆకాంక్షించారు.

## దాదన,గజ్జల వార్ల కళ్యాణ వేడుకల్లో రెడ్యం

**దువ్వూరు మేజర్‌న్యూస్;** దువ్వూరు మండలం, నీలాపురం గ్రామానికి చెందిన దాదన పద్మ నాభరెడ్డి కుమారుడు శేష శయన రెడ్డి, గజ్జల భాస్కర్ రెడ్డి కుమార్తె వెంకట ప్రియాంకల కళ్యాణం దువ్వూరులోని సి. వి .వి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి పాల్గొని కాబోయే నూతన వధూవరులు కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు చల్లి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు కర్నాటి ఎల్లారెడ్డి, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, నరసింహారెడ్డి, మంచాల కొనిరెడ్డి, నీలాపురం సర్పంచ్ పల్లె రామయ్య, ముదుమాలశివశంకర్‌రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలుగురు టిడిపినాయకులు,తదితరులుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు





## పిటీయం మోడల్ స్కూల్ డిఈఓ తనిఖీ

పెద్ద తిప్ప సముద్రం,మేజర్ న్యూస్. మండల కేంద్రం పిటీయంలోని మోడల్ స్కూల్ కు గురువారం అన్నమయ్య జిల్లా డీఈఓ సుబ్రహ్మణ్యం ఆయనతోపాటు ఎంఈఓ నారాయణ సందర్శించారు. అనంతరం విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న సదుపాయాల గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదివే విద్యార్థులతో వారు మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించడానికి తగు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మకు అరుదైన గౌరవం

### - మహిళా కీర్తిరత్న ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డుకి ఎంపిక



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా,శ్రీశ్రీ కళావేదిక వారు ఉమెన్స్ డేని పురస్కరించుకొని పోర్డ్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను గుర్తించి పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ సేవలను గుర్తించి ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డు 2026 మహిళా కీర్తిరత్న జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ పురస్కారానికి తనని ఎంపిక చేయడంచాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.మార్చి మూడవ తేదీన విజయవాడలో ఈ పురస్కారాన్ని స్వీకరించడం జరుగుతుందని జల్లా లలితమ్మ తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు,ప్రజా ప్రతినిధులకి, మీడియా ప్రతినిధులకు,సంస్థకు నిధులు ఇస్తున్న దాతలకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తన బాధ్యతలను మరింత పెంచిందని,మున్ముందు సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

## చెట్టుపై నుంచి పడి తెలుగుదేశం కార్యకర్త మృతి

### - నివాళులర్పించిన టిడిపి నేత పి.సురేంద్ర యాదవ్




కురబలకోట,మేజర్ న్యూస్ : చింతచెట్టు పైనుంచి పడి తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృత్యువాత పడిన సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది.మృతుడి కుటుంబ సభ్యుల కథనం మేరకు ఎర్రబల్లి గ్రామం సింగన్నగారిపల్లికి చెందిన పూజారి శ్రీనివాసులు కొడుకు పి.రామచంద్ర అలియాస్ చంద్రు(35) భవన కార్మికునిగా పనిచేస్తూ,భార్య పిల్లలతో పాటు తల్లిదండ్రులను పోషించుకుంటున్నాడు.ఈ క్రమంలో చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా,ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు.దీంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది.విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ పి.రామచంద్ర మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.టిడిపి కార్యక్రమాల్లో రామచంద్ర చురుకుగా పాల్గొనేవాడని,అటువంటి కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరమన్నారు.రామచంద్ర కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోపాటు తాము అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

## స్వచ్ఛ రథం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మైదుకూరు మేజర్ న్యూస్ : స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సంకల్పంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం లో భాగంగా ఖాజీపేట మండల స్వచ్ఛ రథాన్ని మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు ఎంపిడిఓ కార్యాలయం నందు ప్రారంభించడం జరిగింది. ఈ స్వచ రథం గ్రామాలలో ఇంటి వద్దనే పొడి చెత్త అనగా ప్లాస్టిక్, గాజు, లోహ వస్తువులు, పేపర్లు మొదలైన అనేక రకాల వస్తువులను కొని వాటి స్థానంలో ప్రజలకు నిత్యవసర వస్తువులను అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కడప డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి మైథిలి, ఖాజీపేట ఎంపిడిఓ దివిజా సంపతి, ఏవో వెంకట రమణ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై లింగాలలో సమీక్ష సమావేశం..

లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్రీయ బాల స్వస్థయా కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే), గర్భిణీ స్త్రీల అంటీనాటల్ నమోదు, ప్రసవానంతర సేవలు (పోస్ట్‌నాటల్), అలాగే నేషనల్ ప్రోగ్రాము ప్రెవేన్షన్ కంట్రోల్ కాన్సర్ , డైబెట్స్ , కార్డివాసక్యూలర్ డీజీసెస్ స్ట్రోక్ (ఎన్‌సీడీ కార్యక్రమం) కింద జరుగుతున్న సర్వేలు మరియు ఆరోగ్య పరీక్షలపై అధికారులు సమగ్రంగా చర్చించారు.



**గర్భిణీలకు క్రమబద్ధమైన పరీక్షలు తప్పనిసరి – ఎంఓ ఆదేశాలు**

మండల వైద్యాధికారి (ఎంఓ) ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మాతా–శిశు సంరక్షణ (ఎంసీపీ) కార్డు కలిగిన ప్రతి గర్భిణీకి అవసరమైన హోమ్ విజిట్లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

**రక్తహీనత గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణ**

హెమోగ్లోబిన్ స్థాయి 7 గ్రాముల కంటే తక్కువగా ఉన్న గర్భిణీలు -- వారు ప్రైమ్ అయినా, పారా అయినా -- ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని అధికారులు తెలిపారు. ఇూఅవఎఋ వీబన్ దీష్ఠుతీఫ్ కార్యక్రమం కింద 0 నుండి 49 సంవత్సరాల వయస్సు గల మహిళలకు అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక ఇన్ఫ్యూషన్లు**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెమోగ్లోబిన్ స్థాయిలను పెంపొందించేందుకు ఐరన్ సుక్రోస్, మెథిల్ జైమాల్టోస్ ఇన్ఫ్యూషన్లు అందుబాటులో ఉన్నాయని, అదనంగా ఫెరిక్ కార్బోక్సీ మాల్టోస్ (ఎఫ్‌సీఎం) ఇన్ఫ్యూషన్లు కూడా ప్రభుత్వ వైద్య సంస్థల్లో లభ్యమవుతున్నాయని వైద్యాధికారులు తెలిపారు.అన్ని ఆరోగ్య సిబ్బంది ప్రభుత్వ పథకాల అమలులో మరింత శ్రద్ధగా పనిచేసి గర్భిణీ స్త్రీలు మరియు బాలల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు.

## దిగువపల్లిలో నుంచి అహోబిలానికి భక్తుల పాదయాత్ర ప్రారంభం

లింగాల మేజర్ న్యూస్ :-లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనార్థం అహోబిలం కు పాదయాత్రగా బయలుదేరారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది సంప్రదాయంగా అహోబిలానికి పాదయాత్ర నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వారు తెలిపారు. స్వామివారి కృపతో గ్రామానికి శాంతి, సౌభాగ్యం, మంచి వర్షాలు, పంటలు కలగాలని ప్రార్థిస్తూ ఈ యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు జై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నినాదాలతో ఉత్సాహంగా బయలుదేరారు. మార్గమధ్యంలో భక్తులకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పించేందుకు కేతిరెడ్డి సరస్వతి, రామచంద్రారెడ్డి అన్నదాన సౌకర్యం కల్పించినట్టు వారు తెలిపారు. ఈ పాదయాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహంతో, భక్తి భావంతో కొనసాగుతోంది.



## ఏపీఐఐసీ పారిశ్రామిక కేంద్రంలో నూతన పరిశ్రమను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు మండలం ఏపీఐఐసీ పారిశ్రామిక కేంద్రంలో నూతన పరిశ్రమను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. మైదుకూరు పట్టణంలోని చొక్కమ్ లక్షుమయ్య తనయులు నూతనంగా నెలకొల్పిన శ్రీ సాయిరాం ఎంటర్ప్రైజెస్ పరిశ్రమను ప్రారంభించిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు పూర్ణకుమంతో స్వాగతం పలికిన పూజారులు, కుటుంబ సభ్యులు.ఎమ్మెల్యే ను శాలువా ,పూల బొకేతో ఘనంగా సత్కరించిన చొక్కం రామ్మోహన్ దంపతులు.మైదుకూరు ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు అయి యువతకు ఉపాధి లభించాలని ఆ విధంగా మరింత మంది ఆలోచన చేయాలని కోరిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఈ కార్యక్రమానికి హాజరైన మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మీడియా ప్రతినిధులు, టిడిపి నేత బండి రెడ్డయ్య, మిల్లు శీను, యుగంధర్ , పాలమాబు ఇతర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## వైద్య వృత్తి పవిత్రమైనది- ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి

బద్వేల్ మేజర్ న్యూస్ : వైద్య వృత్తి పవిత్రమైనదని, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని వైద్యాధికారులు అన్నారు. బద్వేల్ పట్టణంలోని తొట్టిగారి పల్లెలో గురువారం వైద్య అధికారి జే వినయ్ కుమార్ అభినంద సభ, తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోటవీధి ఖూ?పు వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలు వినయ్ కుమార్ వైద్యాధికారిగా మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. కరోనా సమయంలో కష్టపడి పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలను అదుపు చేసి, ప్రజలలో శుభ్రత, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వారికి అవగాహనపరచడం జరిగింది. సురేంద్రనగర్ ఖూ?పు వైద్యాధికారి శ్రీనివాసులు, గాంధీనగర్ ఖూ?పు వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ, వైద్యాధికారి వినయ్ కుమార్‌ూ?పు కి చేసిన సేవలను కొనియాడారు .ఉన్నత చదువులకు పోయి భవిష్యత్తులో ప్రమోషన్లు పొందాలన్నారు. అనంతరం వైద్య అధికారులు, మలేరియా సబ్ యూనిట్ అధికారులు నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, సిహెచ్‌ఓ చంద్రావతి, ఎదీ సూపర్వైజర్ ప్రసాద్ ,సిహెచ్ ఓ మురళి, శంభు ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్ రావు, శ్రీరాములు, కాసిం వైద్య సిబ్బందులు, వైద్య అధికారి వినయ్ కుమార్ చేసిన సేవలను కొనియాడుతూ, పూలమాలలు ,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## అఖిల భారత రెడ్డి సంఘం అనంతపురం జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలుగా కె. మల్లేశ్వరి రెడ్డి

### - తనను జిల్లా అధ్యక్షురాలు గా నియమించిన జగన్ మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి, రామ భూపాల్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి లకు కృతజ్ఞతలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : అఖిల భారత రెడ్డి సంఘం అనంతపురం జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా అనంతపురం రూరల్ మండలానికి చెందిన కె.మల్లేశ్వరి రెడ్డి అను తనను నియమించినట్లు ఆమె తెలిపారు.గురువారం మల్లేశ్వరిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనను అఖిల భారత రెడ్డి సంఘం అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి లు తనకు ఈ పదవి నియమించినందుకు అభినందనలు తెలుపుచున్నాను అని అన్నారు. జిల్లాలో అఖిల భారత రెడ్డి సంఘమును బలోపేతం చేస్తానని, రెడ్డి మహిళలకు, రెడ్డి జాతికి నా సాయి శక్తుల కృషి చేస్తానని,రెడ్డి అభివృద్ధి కొరకు మహిళల రక్షణ కొరకు సంక్షేమం కొరకు నా వంతు కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, రెడ్డి సంఘము లోని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని మల్లేశ్వరి రెడ్డి తెలిపారు.

## 28 నుంచి ఏపీఎస్ఆర్టీసి శిక్షణా తరగతులు

### - ఎన్ఎంయు జోనల్ అధ్యక్షులు వినోద్ బాబు వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆర్టీసి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 1వ తేది వరకు రెండు రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎంయు కడప జోనల్ అధ్యక్షులుపి.వినోద్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఏపిఎన్జిఓహోమ్ నందు ఈ శిక్షణాతరగతులు జరుగుతాయన్నారు. రెండు రోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి పివి రమణారెడ్డి, జోనల్ ఈడిఎస్ఎస్ రాఘవరావు,జిల్లా డిటిపిఓ పి.రాములు, హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యమానికి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలోని రాష్ట్ర నాయకులు,జోనల్ నాయకులు,రీజనల్ నాయకులు,డిపో అధ్యక్షులు,కార్యదర్శిలు,చైర్మన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్,గ్యారేజ్ అధ్యక్షులు,కార్యదర్శిలు,సిసియస్ డెలిగేట్స్ పాల్గొని విజయవంతం చేయాలని పాల్ వినోద్ బాబు పిలుపునిచ్చారు.

# జనసేన పార్టీ ఉద్యమి కార్యక్రమం ఓ ఉద్యమంలా సాగాలి

### - రాజంపేట పార్లమెంటు పరిశీలకులు కళ్యాణం శివ శ్రీనివాసరావు
### - మదనపల్లిలో ఘనంగా ప్రారంభమైన జనసేన ఉద్యమి..
### - హాజరైన గంగారపు రాందాస్ చౌదరి, జంగాల శివరాం రాయల్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గంలో 30 వేల సభ్యత్వ నమోదు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు.గురువారం మదనపల్లి పట్టణం, ఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఉద్యమి,సాధక్,ప్రదాత అన్న పేర్లతో ప్రారంభించిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు(కేకే) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నాయకులు, సాధక్, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిశీలకులుగా కళ్యాణం శివ శ్రీనివాసరావు విచ్చేసిన సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్,జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్,రాయలసీమ కోఆర్డినేటర్ దారం అనిత,సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,కోడికండ్ల అమర్నాథ్,హరిప్రసాద్ తదితరులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కళ్యాణం శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 2026 సంవత్సరంలో జనసేన పార్టీ సభ్యత్వ సభ్యులను జాయిన్ చేసే వారిని వాలంటీర్లని అని పిలవడం నచ్చక పార్టీ అధ్యక్షులు పేరు మార్చడం జరిగిందన్నారు.జనసేన సైనికులు,వీర మహిళల వారికి ఒక గౌరవం,హోదా ఇవ్వడానికి సభ్యత్వం తీసుకునే వారిని ఉద్యమి అని,సభ్యత్వం ఇచ్చేవారిని సాధక్ అని పేరు,పార్టీ కోసం పనిచేస్తూ ఆర్థికంగా సహాయపడే వారి కోసం ప్రదాత అన్న పేరును పెట్టడం జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ సభ్యత్వం తీసుకుని రెండు కోట్లు ఇచ్చి ఆయన ఉద్యమిగా చేరడం గర్వకారణమన్నారు.జనసేన పార్టీ క్రియాశీలక ముఖ్య ఉద్దేశ్యం జనసేన నాయకులు కార్యకర్తలు సాదక్ లు వీర మహిళలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.అనంతరం జనసేన పార్టీ రాయలసీమకు కో -




కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని,బాధ్యతగా పనిచేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రాజంపేట పార్లమెంట్ 7 నియోజకవర్గాలలో మదనపల్లిని మొదటి స్థానంలో నిలపాలని చెప్పారు.30 వేల మందిని సభ్యత్వం చేసి పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇస్తామని తెలిపారు.ప్రతి ఒక్క సాదక్ శక్తికి మించి కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీకి రావాల్సిన వాటా మనకు దక్కేందుకు ఇది మంచి అవకాశమన్నారు. అదేవిధంగా జంగాల శివరాం రాయల్ మాట్లాడుతూ జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకునే వారికి ప్రమాద బీమాతోపాటు అనేక ప్రయోజ నాలు ఉంటాయన్నారు.ఇతర పార్టీల నుండి వచ్చే వారిని నిశితంగా పరిశీలించి,అందులో మంచివారిని గుర్తించి సభ్యత్వం ఇస్తే మంచిదేనన్నారు.అదేవిధంగా ప్రతి జన సైనికుడు ప్రముఖ ఇచ్చిన లక్ష్యాలను అదిగిమించాలని సూచించారు.ఇందులో భాగంగా మదన పల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ పుట్టినరోజు వేడుకలను జనసేన ప్రముఖులు,జన సైనికుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువాలతో సత్కరించి ఆయనకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట కళ్యాణ్,తాళ్లగిరి, నాయుని జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీపతి, రోనూరు బాబు, మేకలచెరువు అర్జున, చంబకూరు చంద్ర, సనావుల్లా, బాబు, జయ భవ్య, భారతి పెద్దఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దళితులపై సాగుతున్న మారణహోమాన్ని అరికట్టాలి..

### - ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం డిమాండ్

కడప మేజర్ న్యూస్ : రాష్ట్రంలో దళితుల ప్రాణాలకు రక్షణ కరువైందని, అరాచక శక్తులు బరితెగిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు మురహరి ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఈ సందర్భంగా కడప నగరంలో తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూరాష్ట్రంలో దళితులపై దాడులు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కడప జిల్లా పోరుమామిళ్లలో ఇద్దరు దళిత యువకులను అత్యంత పాశవికంగా మర్డర్ చేయడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయం. అలాగే కర్నూలు జిల్లాలో ఒక దళిత నాయకుడిని పక్కా పథకం ప్రకారం హత్య చేశారు. ఇవి కేవలం వ్యక్తిగత గొడవలు కావు, దళిత జాతిని అణచివేయాలనే కుట్రలో భాగం. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం వల్లే నేరస్తులకు ధైర్యం పెరుగుతోంది. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు మురహరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూఃరాష్ట్రవ్యాప్తంగా యువత, ముఖ్యంగా దళిత యువకులు టార్గెట్ అవుతున్నారు. పోరుమామిళ్ల ఘటనలో మరణించిన యువకుల కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతం. ప్రభుత్వం



తక్షణమే స్పందించి నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి. చట్టాలు పుస్తకాల్లోనే ఉన్నాయి తప్ప, అమలులో కనిపించడం లేదు. దళితుల రక్తం చిందిస్తే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్త యువజన పోరాటానికి సిద్ధమౌతామన్నారు. ప్రభుత్వానికి కీలక డిమాండ్లు సెన్సిటివ్ జోన్ ఏర్పాటుచేసి, రాష్ట్రంలో దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను, దళిత జనాభా ఎక్కువగా ఉన్న సమస్యాత్మక గ్రామాలను తక్షణమే ఃసెన్సిటివ్ జోన్లుః (అతి సున్నిత ప్రాంతాలు) గా ప్రకటించాలి. అక్కడ నిరంతరం పోలీసు రక్షణ (పోలీస్ ఔటపోస్ట్లు ) కల్పించి, దళితులకు భద్రతపై భరోసా ఇవ్వాలి. పోరుమామిళ్ల, కర్నూలు హత్య కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించి, 90 రోజుల్లోపు నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ. కోటి రూపాయల చొప్పున పరిహారం ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద రాజీలేని కఠిన చర్యలు తీసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకూడదు.ఈ దాడులు ఇలాగే కొనసాగితే, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.

## పులివెందుల పోలీసుల మెడకు చుట్టుకుంటున్న కేసులు

పులివెందుల మేజర్ న్యూస్: పోలీసుల మెడలకు కేసులు చిక్కుకుంటున్నాయి. మొన్న సింహాద్రిపురం లో సీఐ రమణ ఎస్ఐ అనిల్ కుమార్లు లంచం తీసుకుంటున్నకేసులో ఏసీబీకి చిక్కిన విషయం విధితమే ఇలా చెప్పుకుంటూ పోతే పులివెందుల పోలీసులు పైన అనేక కేసులు ఉన్నాయి. ఈ మధ్యకాలంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్‌ను కులం పేరుతో దూషించి, చిత్రహింసలు పెట్టిన డిఎస్పీ మురళి నాయక్, సీఐ ఎన్వీ రమణ లపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన పార్నపల్లి కిషోర్ పులివెందుల డిఎస్పీ మురళి నాయక్, సీఐ ఎన్వీ రమణలపై చర్యలు తీసుకోవాలని మానవహక్కుల కమిషన్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పులివెందులలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి కట్టిన టీడీపీ జెండాలను తొలగించారని కిషోర్‌తో పాటు 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్లు మార్చి తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన బాధితులు పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌తో పాటు పలువురు కీలక నేతలను అప్పట్లో అరెస్ట్ చేసిన పోలీసులు గతం లో 13 మంది ని రాత్రికి రాత్రి వేముల పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి ఉదయం థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు

**అసలు వేముల పోలీస్ స్టేషన్ కే తీసుకెళ్లలేదు అంటూ పోలీసుల బుకాయింపు**

వేముల పోలీసు స్టేషన్లో తనను కులం పేరుతో దూషించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఫిర్యాదు చేసిన పార్నపల్లి కిషోర్ కక్ష సాధింపుగా అక్రమ కేసులతో పాటు అక్రమంగా రౌడీ షీట్ ఓపెన్ చేశారని కమీషన్ కు విన్నవించుకున్న బాధితుడు నాలుగు వారాల్లోగా డిఎస్పీ మురళి నాయక్, సీఐ ఎన్వీ రమణలపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ ని ఆదేశించిన జాతీయ మానవహక్కుల కమిషన్ ఇప్పటికే పట్టపగలు పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ అడ్డంగా ఏసీబీకి దొరికిన సీఐ ఎన్వీ రమణ అదే కేసులో డిఎస్పీ మురళి నాయక్ ప్రమేయం ఉందనే ఆరోపణలపై ఓ రోజంతా విచారణ జరిపారు. మరో వైపు సీఐ రమణ ఇంట్లో సోదాలు, అక్రమ మద్యం దొరకడంతో చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు.

## ఏఐటీయూసీ జిల్లా కమిటీలో వీఆర్ఏ సంఘ నేతలకు చోటు

**– జిల్లా సమితి సభ్యులు గా కోడూరు పుల్లయ్య, పాణ్యం చెన్నయ్య ఎన్నిక**




కడప మేజర్ న్యూస్ : ఏఐటీయూసీ కడప జిల్లా సమితి లో గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం నేతలకు చోటు దక్కింది.ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు గా కోడూరు పుల్లయ్య ను పాణ్యం చెన్నయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లా లో కార్మికుల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. వీఆర్ఏ లు చాలా సమస్య లతో సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు. వీ ఆర్ ఏ ల సమస్య లపై ఏఐటీయూసీ జిల్లా కమిటీలో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.మా ఎన్నికకు సహకరించిన జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఎస్సి పరీక్షల విధులలోని అసంబద్దాలను సవరించాలి..

కలసపాడు మేజర్ న్యూస్ : మార్చి నెలలో జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం కేటాయించిన చీఫ్ సూపరింటిండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ విధులలో జరిగిన అసంబద్దాలను సవరించాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి తెలిపారు. గురువారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ గత మాదిరిగా కాకుండా ప్రస్తుత సంవత్సరం పరీక్షల విధులన్నీ రాష్ట్రస్థాయి నుండే కేటాయిస్తుండటంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఒకే స్కూలులో సగం కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులకు డ్యూటీలు రావడం,కొన్ని స్కూళ్లలో అసలే డ్యూటీలు రాకపోవడం జరిగిందన్నారు.ఒక పాఠశాల నుండి సగం మంది కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులు పరీక్షల విధులకు వెళితే పాఠశాల నిర్వహణ చాలా కష్టతరమవుతుందన్నారు. అంతేకాకుండా ప్రధానోపాధ్యాయులు కొంతమందికి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ డ్యూటీ రావడం,స్కూల్ అసిస్టెంట్లకు చీఫ్ సూపరింటెండెంట్ డ్యూటీ రావడం వంటి పొరపాట్లు జరిగాయన్నారు.



అదే మాదిరిగా కొంతమందికి దూరప్రాంతాలలోని పరీక్షా కేంద్రాలకు విధులు కేటాయించడం జరిగిందన్నారు.గతంలో పరీక్షల నిర్వహణ అనుభవం ఉన్న వారిని విధులకు కేటాయించకుండా, కొన్నిచోట్ల కొత్త వారికి విధులు కేటాయించడం జరిగిందన్నారు. కనుక జరిగిన పొరపాట్లను, అసంబద్దాలను జిల్లాస్థాయిలోనే సరిచేసేలా అవకాశం కల్పించాలన్నారు.అదేవిధంగా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, ఇతరత్రా ఇబ్బందులు ఉన్న వారిని మినహాయించేలా చర్యలు చేపట్టి, పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలన్నారు.

## ఉపాధి హామీలో వికసిత్ భారత్ ఆటవిక మిషన్ కొత్త చట్టం

**– హార్టికల్చర్ గోకులాలకు పశువుల తొట్లకు డబ్బులు వెంటనే చెల్లించాలి**

**– గ్రామస్థాయిలో ప్రణాళికల తయారీ – ఏపీడి మధుబాబు**

సంబేపల్లి మేజర్ న్యూస్ : ఉపాధి హామీ లో వికసిత్ భారత్ ఆటవిక మిషన్ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని ప్రజలలోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉపాధి హామీ ఏపీ డి మధుబాబు తెలిపారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో ఉపాధి హామీ సిబ్బందికి కొత్త చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వి బి జి రామ్ జి గ్రామీణ కుటుంబాల కోసం ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు తెలియజేశారు ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు నిరుద్యోగ భృతి హక్కు కూలీలకు సమయానికి వేతనం చెల్లింపు గ్రామస్థాయిలో ప్రణాళికలు తయారు చేయడం గురించి తెలిపారు. ఇందులో నాలుగు ప్రధాన కేటగిరీలు కలవన్నారు. నీటి భద్రత సంరక్షణ సంబంధించిన పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు, జీవనోపాధి పెరుగుదల పనులు,వాతావరణ మార్పులు ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు కలవన్నారు. వ్యవసాయ పనుల కొరకు రెండు నెలలు సెలవులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం యొక్క



ఉపయోగాలను సిబ్బందితో చర్చించారు. హార్టికల్చర్, గోకులాలు, పశువుల తొట్లు పనులు పూర్తయిన వాటికి సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. పెండింగ్లో ఉన్న పనులపై చర్చించారు. నారాయణ రెడ్డి పల్లి గ్రామంలో కాలువపూడికి తీత పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఉపాధి సిబ్బందితో జరుగుతున్న పనులపై వాకప్ చేశారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వికసిద్ భారత్ ఆఖరి కమిషన్ కొత్త పథకంపై కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రెడ్డి జవహర్,జెయి వెంకటపతి ,టి ఏ మహేష్ ,యఫ్ ఏ రమేష్, తిరుమలేశు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ5లో

# మన శంకర వరప్రసాద్ గారు..

కడప మేజర్ న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5 వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి పాత్రల్లో నటించారు. భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ




ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి.

## సామాజిక ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక ఇఫ్తార్

**– రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్**

కురబలకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ముదివేడులో తెలుగు యువత సభ్యులు అబ్జల్ బాషా ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రంజాన్ మాసం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించి,అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు సామాజిక ఐక్యత,సౌభ్రాతృత్వానికి ప్రతీక అన్నారు.ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలు,నియమ



నిష్ఠలతో ఆచరించే రంజాన్ మాసం పుణ్య ఫలాల సమాహారమని పేర్కొన్నారు.ఈ మాసంలో కఠోరమైన ఉపవాసాలు,భక్తిశ్రద్ధలతో తరావీహ్ నమాజ్,జకాత్,ఫిత్రా దానాలు,ఇత్యాది పుణ్య కార్యాలను ఆచరించడం వలన సమాజంలో ప్రత్యేకమైన ధార్మిక శోభ సంతరించుకుంటుందన్నారు.ఉపవాసాలను ఆచరించడం వలన పేదల ఆకలి బాధలు తెలుస్తాయని,సామూహిక సహరి,ఇఫ్తారీ కార్యక్రమాలతో సేవా భావం అలవడుతుందన్నారు.సమాజంలో శాంతి, సామరస్యాలను,నైతిక విలువలను పెంపొందించేందుకు రంజాన్ మాసం ఎంతో ఉపక్రమిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆయుబ్,వెంకటేష్,ముదివేడు ముస్లిం నాయకులు,తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగు యువత,తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## సిద్దవటం ఎస్ఐ హారికను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

సిద్ధవటం మేజర్ న్యూస్ : సిద్దవటం మండలం పోలీస్ స్టేషన్లో లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై హారికను మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసిన టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ నూర్ భాషా దూదేకుల డైరెక్టర్ డా. వీరభద్రుడు మండలంలోని టీడీపీ నాయకులు సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరధ రామానాయుడు , సిద్దవటం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సయ్యద్ జవహర్ బాషా సంజీవ్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి గారు, క్లస్టర్ కో కన్వీనర్ శంకర్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి రామచంద్ర, మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి భాస్కర్ రెడ్డి, మండల మాజీ కన్వినర్ మూలపల్లి సుబ్బారెడ్డి, రమణ రెడ్డి , సిద్దవటం విష్ణు, వెంకటయ్య తదితర నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



సిద్ధవటం మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కింద పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 6 వ తేదీన చేపట్టనున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఛలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్ధవటం ఎంఆర్సి లో ఎంఈఓ లు నాగరత్నమ్మ,అరుణ లకు ఆయనతోపాటు ఎంఆర్సి సిబ్బంది,పార్ట్ టైం ఉద్యోగులు నోటీసులు ఇచ్చారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంటిఎస్, ఉద్యోగ విరమణ వయసు 62, సంవత్సరాలు పిఎఫ్,ఈఎస్ఐ క్రమబద్ధీకరణ,ఉద్యోగ భద్రత మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నామని సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న పలు విభాగాల ఉద్యోగులు హాజరవ్వాలని ఆయన కోరారు.

## పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డు లో మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర ఏడవ వార్డు కౌన్సిలర్ ఏపీ సుమలత దంపతుల నూతన పెట్రోల్ పంపు ఏపీ వెంకటయ్య ఫిల్లింగ్ స్టేషన్ ను రిబ్బన్ కట్ చేసి, టెంకాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే. నూతన వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆశాభవం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కారం చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర. ఈ ప్రారంభోత్సవానికి హాజరైన మైదుకూరు తాసిల్దార్ నరేంద్ర, ఎస్ బి ఐ బ్యాంకు ప్రతినిధులు హెచ్పిసిఎల్ ప్రతినిధులు, మైదుకూరు నియోజకవర్గం టిడిపి నేతలు, శ్రేయోభిలాషులు ,స్నేహితులు ,కష్టమర్లు పాల్గొన్నారు.




# వడ్డెర్ల సంక్షేమ అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

### - అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ రావు..

కడప మేజర్ న్యూస్ : వడ్డెర్ల సంక్షేమం, అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఏపీ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు తెలిపారు. గురువారం కడప నగరంలోని బీసీ భవన్లో ఆదరణ పథకం--3, కడపజిల్లా వడ్డెర్ల సమస్యల గురించి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వరరావు, , వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఓర్సు బాలకొండయ్య మాజీ కార్పొరేటర్--3, మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్ఛార్జి మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వడ్డెర్ల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ ఆయా అంశాలపై వడ్డెర సంఘ నేతలతో సమీక్షిస్తున్నామన్నారు. సమావేశం దృష్టికి తీసుకొచ్చిన అన్ని అంశాలను ముఖ్యమంత్రితోపాటు మంత్రులు లోకేష్, సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతోపాటు స్థానిక సమస్యలను ఆయా శాసనసభ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెర్ల ముద్దుబిడ్డ వడ్డె ఓబన్న జయంతి వేడుకలు అధికారిక కార్యక్రమంగా నిర్వహించి వడ్డెర్లకు తగిన గౌరవాన్ని కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాబోయే కాలంలో వడ్డెర్లకు



సంబంధించి అన్ని అంశాల్లో తగిన న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ దేరంగుల రమణయ్య, ఏపీ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తమ్మిశెట్టి రమాదేవి, ఇతర డైరెక్టర్లు గండికోట వెంకట సుబ్బయ్య, దుర్గా మహాలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు, వడ్డెర రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్, చిన్న ఆంజినేయులు, వి వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

### - బ్యాంకింగ్ సేవలు బీమా పథకాలపై నిపుణుల సూచనలు..

వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దపుత గ్రామపంచాయతీలో గ్రామస్థాయిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్యాంకింగ్ సేవలు మరియు ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన పొందారు, ఈ సమావేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాపురం శాఖ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ డీఈఏఎఫ్ ఖాతా గురించి వివరించారు, బ్యాంకులో పదేళ్లకు పైగా ఎటువంటి లావాదేవీలు జరగని ఖాతాల్లోని నగదు డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ ఖాతాకు బదిలీ అవుతుందని తెలిపారు, అలాంటి ఖాతాల్లో డబ్బులు ఉన్నట్లయితే సంబంధిత శాఖను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పించడం ద్వారా తిరిగి పొందవచ్చని చెప్పారు, విడ్స్ కౌన్సిలర్ ధనాంజనేయులు మాట్లాడుతూ కేవైసీ నవీకరణ, ఈ కేవైసీ, రీ కేవైసీ, సీ కేవైసీ విధానాల ప్రాముఖ్యతను వివరించారు. ఖాతాదారులు తమ వ్యక్తిగత వివరాలను సమయానికి నవీకరించుకోవడం ద్వారా బ్యాంకింగ్ లావాదేవీలలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు, విడ్స్ కౌన్సిలర్ ఒబులేసు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి సంవత్సరానికి 436 రూపాయలు మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి సంవత్సరానికి 20 రూపాయలు చెల్లించి కుటుంబ భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవచ్చని వివరించారు. ప్రతి



కుటుంబం ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, విడ్స్ కౌన్సిలర్ సాంబశివుడు సైబర్ మోసాల నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు, అపరిచిత ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, బ్యాంకు వివరాలు మరియు ఓటీపీ లాంటి గోప్య సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు, కార్యక్రమంలో సి.కె.దిన్నె మండల సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ ఒబులేసు, వి.ఓ.ఏ దస్తగిరమ్మతో పాటు గ్రామ రైతులు, మహిళలు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించిన ఈ ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ప్రజల్లో ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలిచింది..

## వైభవంగా రాచమల్లు వారి వివాహ వేడుక

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కుమార్తె శ్రీమతి కృష్ణ కావ్య - వినీత్ రెడ్డి ల వివాహం గురువారం హైదరాబాద్ లోని కె కన్వెన్షన్ హాల్ లో జరిగింది. వివాహ మహోత్సవానికి మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి శ్రీమతి వై.స్ భారతి రెడ్డి, కడప జిల్లా ఎం.పి వై.యస్ అవినాష్ రెడ్డి సతీమణి వై.యస్ సమత రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఆర్కె రోజా,



టి. హరీష్ రావు తో పాటు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కు చెందిన పలువురు ప్రముఖ రాజకీయ నేతలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.